

జేఏసీ ఏర్పాటు అభినందనీయం

మంచిర్యాలక్రైం, సెప్టెంబరు11 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ సంఘాల జాయింట్ స్టాఫ్‌కౌన్సిల్(జేఏసీ) ఏర్పాటు చేయడం అభినందనీయమని టీఆర్‌టీఎఫ్ జిల్లాశాఖ అధ్యక్షులు రాసపల్లి రవి, ప్రధాన కార్యదర్శి తిరుపతి, ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం జీవో నెంబర్ 185ద్వారా ఉత్తర్వులు జారీ చేసి రాష్ట్ర ప్రభుత్వానికి టీఆర్‌టీఎఫ్ తరుపున ధన్యవాదాలు తెలిపారు. గత ప్రభుత్వం రద్దు చేసిన జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌ను తెలంగాణ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ సివిల్ సర్వీసెస్ 2001 నిబంధనల ప్రకారం తిరిగి ఏర్పాటు చేస్తూ 9సంఘాలకుశాశ్వత సభ్యులుగా అవకాశం కల్పించినందుకు సంతోషం వ్యక్తం చేశారు. దీంతో నాలుగు నెలలకు ఒకసారి జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశాలు నిర్వహించే అవకాశాలు ఉందన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ఇది మంచి అవకాశమన్నారు. ప్రభుత్వానికి ఉద్యోగులకు సత్సంబంధాలు మెరుగు పడుతాయన్నారు.

చందారంలో ఉచిత వైద్య శిబిరం

లక్షెట్టిపేట, సెప్టెంబరు 11(ఆంధ్ర జ్యోతి): మండలంలోని చందారం గ్రామంలో గురువారం వెంకట్రావుపేట ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసారు. ఈ శిబిరంలో గ్రామంలోని ప్రజలకు వైద్యపరీక్షలు నిర్వ హించి మందులు పంపిణీ చేసారు. ఈసందర్భంగా పీహెచ్‌సి సూపరిండెంట్ డాక్టర్ సతీష్ మాట్లాడుతూ సీజనల్‌వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలో భాగంగా గ్రామాల్లో వైద్యశిబిరాలను ఏర్పాటు చేస్తు న్నామన్నారు. ప్రజలుఆరోగ్య సమస్యలు ఉంటే ప్రభుత్వ ఆసుత్రుల్లోనే చూపించు కోవాలని ప్రైవేటుఆసుపత్రుల్లో చూపించుకుని డబ్బులను వృధా చేసుకోకూడ దన్నారు. లక్షెట్టిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని వైద్యసదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. గ్రామాల్లో గర్భిణులకు ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఇచ్చే వ్యాక్సి న్లపై వివరించారు. ఈ శిబిరంలో పీహెచ్‌సీ హెల్త్‌సూపర్‌వైజర్ మార్త, టీబీ సూప ర్‌వైజర్ సురేష్, ఎంఎల్‌హెచ్‌పీ సుమలత, ఏఎన్ఎం మంకుబాయి, పంచాయితీ సెక్ర టరీ శ్రీలత, హెల్త్‌అసిస్టెంట్లు వేణు, గఫూర్ పాల్గొన్నారు.

సీఎంఆర్ బకాయిలపై సర్కార్ సీరియస్..



- వానాకాలంలో 15, యాసంగిలో 55 శాతం పెండింగ్
- బకాయి మిల్లులపై ఆర్ఆర్ యాక్టు ప్రయోగం
- క్రిమినల్ కేసులూ నమోదు చేస్తున్న అధికారులు
- కుటుంబ సభ్యుల ఆస్తుల జప్తునకూ సన్నాహాలు
- జిల్లాలో రూ. కోట్లలో పేరుకు పోయిన బకాయిలు

మంచిర్యాల, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం అందజేసిన ధాన్యాన్ని మరాడించి బియ్యంగా మార్చి తిరిగి అప్పగించడంలో జిల్లాలోని కొందరు రైస్ మిల్లర్లు తీవ్ర నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తున్నారు. గడువు ముగిసినా లక్ష్యం మేరకు సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) ఇవ్వని మిల్లులపై ప్రభుత్వం కఠిన చర్యలకు ఉపక్రమిస్తున్నా మొండి బకాయిదారుల్లో చలనం రావడం లేదు. ఆయా సీజన్లలో పౌర సరఫరాల శాఖ అధ్వర్యంలో ధాన్యం స్వీకరించిన మిల్లులు సకాలంలో బియ్యం అందించాలని ఆదేశాలు జారీ చేస్తున్నా పట్టించుకోకపోవడంతో రెవెన్యూ రికవరీ (ఆర్ఆర్) యాక్టు, క్రిమినల్ కేసులు నమోదు చేస్తున్నారు. గత సెప్టెంబరు 30 లోపు బియ్యం అప్పగించాలని ప్రభుత్వం హెచ్చరించినా మిల్లర్ల నుంచి స్పందన రాలేదు. కడపటి సంవత్సరం వానాకాలం సీజన్‌కు సంబంధించి ఇచ్చితంగా మిల్లర్ల నుంచి బియ్యం తీసుకోవాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ నుంచి జిల్లా అధికారులకు ఆదేశాలు ఉన్నాయి. చాలామంది మిల్లర్లు పలు కారణాలు చెబుతూ దాటవేసే ప్రయత్నం చేయడంతో అధికారులు ప్రత్యక్షచర్యలకు పూనుకుంటున్నారు. 2022-23 నుంచి 2023-24 సీజన్లకు సంబంధించి బకాయిలు దాదాపుగా రికవరీ కాగా 2024-25 ఆర్థికసంవత్సరానికి సంబంధించి మొద్దంలో సీఎంఆర్ పెండింగ్‌లో ఉంది. ఆ ఏడాది ఖరీఫ్‌సీజన్‌లో 78875 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుంచి సేకరించగా, సీఎంఆర్‌కోసం 53079 మెట్రిక్ టన్నులను మిల్లులకు అప్పగించారు. వాటి నుంచి నేటి వరకు 44543 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని తిరిగి అందజేయగా 85శాతం రికవరీ అయింది. మిగిలిన 8535 మెట్రిక్ టన్నులు మిల్లర్ల వద్ద పెండింగులో ఉన్నాయి. సీజన్ మారినా సంబంధిత మిల్లర్ల నుంచి స్పందన లేకపోవడం గమనార్హం. అలాగే ఆ సంవత్సరం రబీ సీజన్‌కు సంబంధించి 91028 మెట్రిక్‌టన్నుల ధాన్యం సేకరించగా, వాటి నుంచి 61899 మెట్రిక్ టన్నులను సీఎంఆర్ కోసం అప్పగించారు. అందులో ఇప్పటివరకు కేవలం 27,824 మెట్రిక్ టన్నుల బియ్యం మాత్రమే తిరిగి అందజేయగా, మరో 34074 మెట్రిక్ టన్నులు పెండింగులో ఉంది. ఈ సీజన్‌లో సీఎంఆర్ పూర్తయింది కేవలం 45 శాతం కావడం కొసమెరుపు.

ధాన్యం పక్కదారి...

జిల్లా వ్యాప్తంగా రైస్ మిల్లులకు అప్పగించిన ధాన్యం పక్కదారి పడుతుందనే ఆరోపణలు ఉన్నాయి. ధాన్యాన్ని బియ్యంగా మార్చి బహిరంగ మార్కెట్లో విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. సీఎంఆర్ ఇచ్చే సమయంలో రేషన్ బియ్యాన్నే కొనుగోలు చేసి, తిరిగి అప్పగిస్తున్నారనే ఆరోపణలు సైతం ఉన్నాయి. తనిఖీలో సమయంలో నిల్వలు చూపించాల్సి రావడంతో రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేస్తూ సీఎంఆర్‌గా చూపుతున్నట్లు తెలుస్తోంది. ఎఫ్‌సీఐ అధికారులు పరిశీలన సమయంలోనూ లెక్కలు చూపించకుండా తప్పించుకున్న మిల్లర్లు ఉన్నారు. గతంలో కొన్ని మిల్లుల్లో రేషన్ బియ్యం పట్టుబడటమే దీనికి నిదర్శనం. అలాగే ఒక్కొక్కరికి రెండేసి చొప్పున మిల్లులు ఉండగా, గత కొన్నేళ్ల ప్రభుత్వం ఇచ్చే ధాన్యంతో కోట్లకు పడగలెత్తుతున్నారు. వీటన్నింటి పైనా విచారణ జరిపేందుకు పౌరసరఫరాల శాఖ సిద్ధపడుతోంది.

జిల్లాలో సీజన్ల వారీగా మిల్లర్లకు కేటాయించిన ధాన్యం, తిరిగి ఇవ్వాల్సిన బియ్యం వివరాలు మెట్రిక్ టన్నుల్లో....

సంవత్సరం	సీజన్	ధాన్యం	ఇవ్వాల్సిన బియ్యం	పెండింగ్
2022-23	ఖరీఫ్	40470.78	7308.583	2217.552
2022-23	రబీ	92169	26449	6716
2023-24	ఖరీఫ్	139664	94057	39473
2023-24	రబీ	85266.520	57748	33600
2024-25	ఖరీఫ్	53079	44543	8535
2024-25	రబీ	61899	27824	34074

కేసులు నమోదవుతున్నా మారని తీరు...

సీఎంఆర్ ఇవ్వడంలో నిర్లక్ష్యం వహిస్తున్న మిల్లర్లపై జరిమానాలు, కేసులు విధిస్తున్నా వారి తీరు మారడం లేదు. ప్రతీ సీజన్‌లో ప్రభుత్వమే రైతుల నుంచి మద్దతు ధరతో కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ జరుపుతోంది. ఈ ధాన్యాన్ని జిల్లాలో ఉన్న మిల్లులకు కేటాయిస్తే..

(తరువాయి 7లో)

రైతాంగ పోరాటంలో మహామహుల భాగస్వామ్యం



జెండా ఎగురవేస్తున్న నాయకులు

శ్రీరాంపూర్, సెప్టెంబర్ 11 (ఆంధ్రజ్యోతి) : ఆనాడు నిజాం పాలనకు వ్యతిరేకంగా కొనసాగిన రైతాంగ, సాయుధ పోరాటంలో మహామహుల భాగస్వామ్యం ఉందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కలవేన శంకర్ అన్నారు. ఈ నెల 11వ తేదీ నుంచి 17వ తేదీ వరకు నిర్వహిస్తున్న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా శ్రీరాంపూర్‌లోని కటిక దుకాణాల నుంచి బస్టాండ్ వరకు మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. హిమ్మత్‌నగర్ సెంటర్ వద్ద సీనియర్ నాయకుడు నూకల రాజయ్య సీపీఐ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కలవేన శంకర్ మాట్లాడుతూ, మహత్తర పోరాటానికి రావి నారాయణరెడ్డి, దొడ్డి కొమురయ్య నాయకత్వం వహించారన్నారు. వారి పోరాట ఫలితంగానే 10 లక్షల ఎకరాలను భూమి లేని పేదలు పొందారని అన్నారు. ఈ ఉద్యమానికి సంబంధం లేని బీజేపీ తన చరిత్రగా చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు. ఇలాంటి నీతి మాలిన రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, నాయకులు మేకల దాసు, జోగుల మల్లయ్య, జోగుల మల్లయ్య, లింగం రవి, షేక్ బాజీసైదా, పూజారి రామన్న, మిరియాల రాజేశ్వర్ రావు, కొట్టె కిషన్ రావు పాల్గొన్నారు.

విద్యార్థులు నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి

- కలెక్టర్ కుమార్ దీపక్



విద్యార్థికి బ్యాడ్జ్ తొడుగుతున్న కలెక్టర్ కుమార్ దీపక్

హాజీపూర్, సెప్టెంబరు11 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం మండలంలోని గుడిపేటలో గల కేంద్రీయ విద్యాలయంలో నిర్వహించిన ఇన్‌వెస్టీచర్ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాయకత్వం ఒక బాధ్యత గల అధికారమని నిజాయితీ, పట్టుదల, సేవా దృక్పథం ద్వారా సమాజాన్ని ప్రభావితం చేయగలరని తెలిపారు. విద్యార్థులు విద్యతో పాటు సంస్కృతిక కార్యక్రమాలు క్రీడల్లో రాణిస్తూ సమాజంలో జరిగే ప్రతి విషయంపై అవగాహన పెంచుకోవాలన్నారు. మానవ విలువలను కాపాడాలని సరైన నిర్ణయం తీసుకోవడంలో సామాన్యుడికి నాయకుడికి బేధాలు ఉంటాయని పాఠశాల స్థాయి నుంచి నాయకత్వ లక్షణాలు ఉంటే సమాజానికి సేవ చేసే అవకాశం వస్తుందని తెలిపారు. పాఠశాల ఎన్నికల ద్వారా ఎంపికైన హెడ్‌బాయి, హెడ్‌గర్ల్, హౌజ్‌కెప్టెన్లు, వైస్ కెప్టెన్లు, ఇతర విద్యార్థి నాయకులు ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం విద్యార్థులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ దిలీప్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక

మంచిర్యాలక్రైం, సెప్టెంబరు11 (ఆంధ్రజ్యోతి): జిల్లా స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు క్రీడాకారులను ఎంపిక చేసినట్టు జిల్లా అధ్యక్షుడు గోనే శ్యాంసుందర్ రావు, ప్రధాన కార్యదర్శి కనపర్తి రమేశ్ తెలిపారు. హ్యాండ్‌బాల్ రాష్ట్ర జట్టు ఎంపిక పోటీల్లో పాల్గొని అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన రాష్ట్ర జట్టులో చోటు సంపాదించుకున్నవారిని ఈ సందర్భంగా ఆయన అభినందించారు. ఆసిఫాబాద్ గిరిజన ఆదర్శపాఠశాలకు చెందిన గంగుభాయి పార్వతి, వైష్ణవి, బాలుర విభాగంలో జైపూర్ గురుకుల పాఠశాలకు చెందిన సాత్విక్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు వారు తెలిపారు. ఈ నెల 26 నుంచి 30 వరకు హైదరాబాద్‌లో జరిగే మిని బాలబాలికల హ్యాండ్‌బాల్ జాతీయ స్థాయి పోటీల్లో రాష్ట్ర జట్టు తరుపున పాల్గొని తమ సత్తాచాటాలన్నారు. ఎంపికైన క్రీడాకారులను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ కోశాధికారి అలుగువెల్లి రమేశ్ రెడ్డి, కోచ్ సునార్కర్ అరవింద్, పీఈటీ సంతోష్, ఏఎన్ఎం క్రిష్ణవేణి వారిని అభినందించారు.

తవ్వారు..పూడ్చడం మరిచారు

- మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంతో గుంతలో పడి గాయాలపాలవుతున్న పశువులు



వేంపల్లిలో మున్సిపల్ అధికారులు పూడ్చకుండా వదిలేసిన గుంత

హాజీపూర్, సెప్టెంబరు11 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంతో గుంతలో పడి పశువులు గాయాలపాలవుతున్నాయి. మంచిర్యాల కార్పొరేషన్‌పరిధిలోని వేంపల్లిలో జాతీయ రహదారి పక్కనుంచి బెల్లంపల్లి, మందమర్రి మున్సిపాలిటీలకు నీరు సరఫరా చేసే పైప్‌లైన్‌లుఉన్నాయి. రెండు నెలల క్రితం మరమ్మతులకోసం గుంతను తవ్వినా ఆయా మున్సిపాలిటిల కాంట్రాక్టర్ మరమ్మతులు చేశారు గాని గుంతలు పూడ్చడం మరిచి పోయారు. దీంతో గ్రామంలోని పశువులు ఆ గుంతలో పడి గాయాలపాలవుతున్నాయి. ఈ విషయమై పైప్‌లైన్ కాంట్రాక్టర్‌కు మంచిర్యాల కార్పొరేషన్ అధికారులకు గ్రామస్థులు ఫిర్యాదు చేసినా గాని రెండు నెలలుగా చర్యలు తీసుకోవడం లేదని అంటున్నారు. ఈ విషయంలో బెల్లంపల్లి మున్సిపల్ నీటిసరఫరా సూపర్‌వైజర్‌ను వివరణ కోరగా బిల్లులు రావడంలేదని వచ్చిన వెంటనే పూడ్చివేస్తామని సమాధానం ఇచ్చారు.

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం గొప్పది

మంచిర్యాల కలెక్టరేట్ : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం గొప్పదని సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేన శంకర్ పేర్కొన్నారు. రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా గురువారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో జెండా ను ఆవిష్కరించారు. ఈ నెల 11 నుంచి 17 వరకు పోరాట వారోత్సవాలను నాయకులు, కార్యకర్తలు ప్రతిగ్రామంలో, పట్టణంలో ఘనంగా నిర్వ హించాలన్నారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు మేకల దాసు, రేగుంట చంద్రశేఖర్, జోగుల మల్లయ్య, లింగం రవి, శ్రీనివాస్, పౌలు, రాజేశ్వర్‌రావు, పోచన్న, సత్యనారాయణ, రవీందర్, రామన్న, సంతోష్, సమ్మయ్య, రాయమల్లు పాల్గొన్నారు.

ధర్నాను విజయవంతం చేయాలి

మంచిర్యాల కలెక్టరేట్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి) : విశ్రాంత బొగ్గు పెన్షన్‌దారుల సమస్యలను పరిష్కరించాలనికోరుతూ ఈనెల 15న కోల్‌కత్తాలోని కోలిండియా కార్యాలయంముందు జరిగే ధర్నాను విజయవంతం చేయాలని సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకుడు రాళ్లబండి రాజన్న, గజెల్లి వెంకటయ్య పేర్కొన్నారు. గురువారం మంచిర్యాలలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 27సంవత్సరాలుగా పెంపుదలకు నోచుకోని కోల్‌మైన్స్‌పెన్షన్‌ను కరువుభత్యంతో 50శాతం పెంచాలని, కనీసపెన్షన్ రూ.15వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ధర్నాను పెన్షన్‌దారులు విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు నర్సయ్య, మహేందర్‌రాజు, పోశయ్య, గౌతమ్, శంకరయ్య, సత్తయ్య, కొమురయ్య, రమేష్, గంగయ్య, రామయ్య, రాజన్నగౌడ్, అంజన్న, కృష్ణ పాల్గొన్నారు.

ప్రజల సౌకర్యార్థం పుష్కరఘాట్ల పరిశీలన

- కలెక్టర్ కుమార్ దీపక్



చెన్నూరులో పుష్కరఘాట్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ కుమార్ దీపక్

చెన్నూరు, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి) : 2027 సంవత్సరంలో జరగనున్న గోదావరి పుష్కరాలను పురస్కరించుకుని ప్రజల సౌకర్యార్థం పుష్కర ఘాట్‌లను పరిశీలించామని కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. గురువారం చెన్నూరు మండల కేంద్రంలోని పుష్కరఘాట్‌ను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా గోదావరి నది తీరంలో సౌకర్యాల కల్పన దిశగా పుష్కరఘాట్‌ల పరిస్థితులను పరిశీలిస్తున్నామన్నారు. స్టాళ్లు, తాగునీరు, తాత్కాలిక గదులు, వాహనాల పార్కింగ్, ఇతర ఏర్పాట్ల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. చెన్నూరు మున్సిపాలిటీలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణకు సూచించారు. అనంతరం మహాత్మా జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల గురుకుల బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించారు. వంట శాల, తరగతి గదులు, మధ్యాహ్న భోజనం, నాణ్యత, రిజిష్టర్‌లు, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు మెను ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని, శుద్ధమైన నీటిని అందించాలన్నారు. తాజాకూరగాయలు, నాణ్యమైన సరుకులను వినియోగించాలన్నారు. వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ మల్లికార్జున్, ఎంపీడీవో మోహన్, ఉపాధ్యాయులు ఉన్నారు.

టీజీపీఎస్‌సీ చైర్మన్ రాజీనామా చేయాలి

మంచిర్యాల కలెక్టరేట్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి) : గ్రూప్-1 పరీక్ష నిర్వహణలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ విఫలమైనందున నైతిక బాధ్యత వహిస్తూ చైర్మన్ బుర్ర వెంకటేశం రాజీనామా చేయాలని బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు బడికలశ్రావణ్ డిమాండ్ చేశారు. గురువారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిరసన వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ అందరు అభ్యర్థులకు 28 పరీక్షకేంద్రాల్లో సెంటర్లు కేటాయించగా కోటి ఉమెన్స్ కాలేజీలో మహిళఅభ్యర్థులకు ప్రత్యేకంగా రెండు సెంటర్లలో 71మంది ఎంపికయ్యారని, మిగిలిన 26 సెంటర్లలో 139మంది ఎంపికయ్యారని, ఇది ఎలా సాధ్యమన్నారు. ముఖ్యంగా 563ఉద్యోగాల్లో కేవలం 9శాతం మంది మాత్రమే తెలుగుమీడియం విద్యార్థులు ఉన్నట్లు టీజీపీఎస్‌సీ షీల్డ్‌కవర్‌లో పేర్కొందని, ఇంగ్లీష్‌లో 12,381 మంది పరీక్షరాస్తే 508మంది ఎంపికయ్యారని, తెలుగులో 8,694మంది రాస్తే కేవలం 56మంది మాత్రమే ఎంపికయ్యారన్నారు. తెలుగు మీడియం అభ్యర్థులకు అన్యాయం జరిగిందన్నారు. గ్రూప్-1 అభ్యర్థులకు అన్యాయం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు సంపత్, ముస్తఫా, సాగర్, అరుణ్, నాయబ్, రమేష్ గౌడ్, నవీన్, రమేష్, లక్ష్మీకాంత్, చంద్ర కిరణ్, బాపు నాయక్, రాజుయాదవ్, ప్రసాద్, అజయ్ పాల్గొన్నారు.

రాజీ మార్గమే రాజ మార్గం

- చిన్న చిన్న తగాదాలతో సమయం, డబ్బు వృథా చేసుకోవద్దు..
- సీపీ అంబర్‌కిషోర్‌ఝా



రామగుండం సీపీ అంబర్ కిషోర్‌ఝా

మంచిర్యాలక్రైం, సెప్టెంబరు11 (ఆంధ్రజ్యోతి): రాజీ మార్గమే రాజ మార్గమని, కక్షలు, కార్పన్యాలతో ఏమి సాధించలేమని రామగుండం సీపీ అంబర్‌కిషోర్‌ఝా అన్నారు. ఏ కేసులోనైన ఇద్దరు రాజీపడితే వారు ఇద్దరు గెలిచినట్లేనని అన్నారు. ఈ నెల 13న జాతీయలోక్‌అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. లోక్‌అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరు గుతుందన్నారు. రాజీ పడదగిన కేసుల్లో క్రిమినల్ కాంపౌండబుల్‌కేసులు సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబ పరమైన నిర్వహణ కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంక్‌రికవరి, విద్యుత్‌చౌర్యం, చెక్‌బౌన్స్ కేసులు ఇతర రాజీపడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీపడాలని సూచించారు. చిన్నచిన్న కేసులతో కక్షలు పెంచుకొని కోర్టుల చుట్టూ తిరుగవద్దన్నారు. జ్యుడిషియల్ డిపార్ట్‌మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతీఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పోలీసు అధికారులు కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్‌లు, పోలీసుసిబ్బంది రాజీపడ్డ దగిన కేసులను గుర్తించి కేసులను రాజీచేసేందుకు ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించాల న్నారు. లోక్ అదాలత్ ద్వారా సత్వరమే న్యాయం జరు గుతుందని ప్రతిఒక్కరూ లోక్‌అదాలత్‌ను నిర్వహించుకోవాలన్నారు.

బహిరంగ ప్రకటన

ICICI Bank

సమోదిత కార్యాలయం : ICICI బ్యాంక్ టవర్, చక్లి సర్కిల్ సమీపాన, పాత పద్రా రోడ్, వడోదర - 390007
కార్పొరేట్ కార్యాలయం : ICICI బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, ముంబాయి 400051.

బంగారం ఇ-వేలం సహిత ఆహ్వాన ప్రకటన

ICICI బ్యాంక్ లిమిటెడ్ ("ICICI బ్యాంక్") నుండి వారిచే వినియోగించబడిన బంగారు ఆభరణాలపై ఋణవసతి ("వసతి")గా పొందిన వారి బకాయి మొత్తములను తిరిగి చెల్లించవలసినదిగా దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలకు నోటీసులు జారీ చేయబడినవి. తమ బకాయిలను తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, తప్పనిసరి పరిస్థితిలో **సెప్టెంబర్ 22, 2025**న తనఖా చేయబడిన బంగారు ఆభరణములకు మేము ఇ-వేలము నిర్వహించుచున్నాము. ముందస్తు సమాచారం లేకుండా ఖాతాను తొలగించు / ఇ-వేలము తేదీని మార్చు హక్కును ICICI బ్యాంక్ కలిగియున్నది. వేలము ఆన్‌లైన్ ద్వారా **మ.12.30 గం. నుండి మ.3.30 గం.ల మధ్య https://gold.samil.in**లో నిర్వహించబడును. సవివర నియమ నిబంధనల కొరకు దిగువ ఇవ్వబడిన వెబ్‌సైట్‌కు లాగిన్ అవ్వండి. ఋణగ్రహీత మరణించినచో న్యాయవారసులకు అన్ని నిబంధనలు వర్తిస్తాయి.

ఋణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: ఆరేపేట	
220062000939	మెరుగు రాజు
220062001807	పిట్ట అక్షయ్
శాఖ పేరు: ఆర్మూర్	
069562009731	గడ్డి రాములు
069562012769	గురడి రాజేశ్వర్
069562012782	గుండేటి చిన్నా రెడ్డి
శాఖ పేరు: బాచుపల్లి	
279957000103	చంద్రశేఖర్ సిరిగిసిడి
279962002384	సిడుమోలు సాయి విశ్వనాథ్
279957000254	పల్లా హేమంత్ రెడ్డి
శాఖ పేరు: భైంసా	
395562003594	చిక్కలి రాజు
395562006257	బోగాని ప్రతిభ
శాఖ పేరు: బోధన్	
376962007148	చిక్కిన సత్తి బాబు
శాఖ పేరు: బోయిన్‌పల్లి	
761262002834	కిరణ్‌కుమార్ ఆర్రోళ్ల
761262002029	మంద చిన జంగయ్య
శాఖ పేరు: చంద్రంపేట	
220162001358	సుదామల్ శ్రీకాంత్
శాఖ పేరు: చెల్లల్	
220262000715	దుబ్బరాజు దూలూరి
220257000013	ఇప్పల ప్రేమలత
శాఖ పేరు: గజ్వేల్	
774162000546	సయ్యద్ అఖిల్
774162001114	పెద్ద నర్సింహులు
శాఖ పేరు: ఘట్కేసర్	
179362007165	చిలుకూరి భావన
శాఖ పేరు: గోదావరిఖని	
068262009560	పోతుగంటి కుమార్
శాఖ పేరు: హుస్నాబాద్	
787557000197	బొమ్మ సంపత్
శాఖ పేరు: హైదరాబాద్- బహదూర్‌పురా	
736262000617	మొహమ్మద్ నసీర్ ఉద్దీన్
శాఖ పేరు: హైదరాబాదు- డెయిరీ ఫామ్ రోడ్	
483457000016	టి రాజశేఖరం
483457000026	టి రాజశేఖరం
శాఖ పేరు: హైదరాబాద్- కెపిహెచ్‌బి కాలనీ	
434762000869	అంజలి కుమారి సిన్హా
శాఖ పేరు: హైదరాబాద్- మోతీ నగర్	
236662002901	అబ్దుల్ హఫీజ్
శాఖ పేరు: హైదరాబాద్- నానక్‌రామ్‌గూడ	
721262000457	పార్వతి జోగి
శాఖ పేరు: హైదరాబాద్-రాయదుర్గం	
444457000033	కొమ్మా శివలలిత
శాఖ పేరు: హైదరాబాద్- అబిడ్స్	
041062006374	రితేష్ వర్మ
041062006388	అనురాగ్ కిగ్గాల్
శాఖ పేరు: హైదరాబాద్- అల్వాల్	
111757000043	సందీప్ రెడ్డి వంగ
శాఖ పేరు: హైదరాబాద్- ఫిలింనగర్	
111962002981	ఎస్.వి.ఆర్ ఎక్స్ మూవర్స్
111905002274	బి బాలనాగులు
శాఖ పేరు: హైదరాబాద్- హస్తినాపూర్	
386662002211	బండారు శ్రీకాంత్ రెడ్డి
శాఖ పేరు: హైదరాబాద్- హయత్ నగర్	
238462001788	చదలవాడ హిమబిందు శ్రీ స్నేహ
శాఖ పేరు: హైదరాబాద్ - కూకట్‌పల్లి	
631262037336	ఎంవిఎస్ సుధాకర్
631257002878	కొండ అశోక్ కుమార్
631262036934	గుండ్లపల్లి అభిలాష్
శాఖ పేరు: హైదరాబాద్ - మాధాపూర్	
004062030239	ఉత్సవ్ ఉమాంగ్
004057000989	కూటూరు కౌటిల్యా రెడ్డి
శాఖ పేరు: హైదరాబాద్ - మలక్‌పేట్	
059662003005	షేక్ పర్వీన్
059662003003	ఓంప్రకాష్ బెనివాల్
శాఖ పేరు: హైదరాబాద్ - నల్లకుంట	
037062008375	జావేరియా ఖాన్
శాఖ పేరు: హైదరాబాద్ - పద్మారావునగర్	
112362001984	మల్లికార్జున్ చింతల
శాఖ పేరు: హైదరాబాద్ - పంజాగుట్ట	
020262009240	ఎస్ నిఖిల్ గౌడ్
020262009244	ఎస్ నిఖిల్ గౌడ్
శాఖ పేరు: హైదరాబాద్ - సంజీవరెడ్డి నగర్	
007562021380	మంగిన శ్రీలక్ష్మీ దుర్గసాయి లత
శాఖ పేరు: హైదరాబాద్ - శేరిలింగంపల్లి	
131762003354	ఎస్ నరేష్
శాఖ పేరు: హైదరాబాద్ - తెలంగాణ ఫుడ్స్	
772162000180	ఆవిడి చంద్రమౌళి
శాఖ పేరు: హైదరాబాద్ - టోలిచౌక్	
112462002075	మొహమ్మద్ వసీయుద్దీన్
112462001510	గుంటుపల్లి మహేష్
శాఖ పేరు: జగిత్యాల	
280862007075	మెడపట్ల లలిత
280862009039	కోలేటి వైష్ణవి
శాఖ పేరు: జనగాం	
070357000107	ముఫీజురహమాన్ మొహమ్మద్
శాఖ పేరు: కరీంనగర్	
043862007776	మధు సుంకె
శాఖ పేరు: కరీంనగర్ - కొతిరాంపూర్	
240062001531	చీకట్ల శ్యామ్‌సుందర్
శాఖ పేరు: కరీంనగర్ - మంకమ్మతోట	
130762003449	అబ్దుల్ జలీల్ అహ్మద్
శాఖ పేరు: కరీంనగర్ - రేకుర్తి	
596857000034	బేతి సుధాకర్ రెడ్డి
శాఖ పేరు: ఖార్కానా	
630862161221	పి కుమార్
శాఖ పేరు: కోకనవానిపల్లి	
222262001158	రాచాల కళ్యాణ్‌రెడ్డి
శాఖ పేరు: లాడునూర్	
286457000008	భోగి గణేష్
శాఖ పేరు: మాధాపూర్	
220762000746	ఐదగొట్టు శంకరి
220762001071	ఐదగొట్టు శంకరి
శాఖ పేరు: మహబూబాబాద్	
750162004029	తల్లాడ కృష్ణ మోహన్
శాఖ పేరు: మహబూబ్‌నగర్	
068962031931	చన్నారం చంద్రశేఖర్
068962032831	ఎండి సాదిక్ బేగ్
శాఖ పేరు: మణికొండ - తెలంగాణ	
322262002911	ముప్పిరిశెట్టి శివ శంకర్
శాఖ పేరు: మంథని	
771962000170	మేకల నాగార్జున
శాఖ పేరు: మెదక్	
069057000305	నాయిని శ్రీనివాస్
069062023505	మహసాని నవీన్
069062025111	నీహాల్ కిష్టయ్య
069062025152	గుద్దంల మల్లేశం
శాఖ పేరు:మేడ్చల్	
279862002139	నరేష్ కుమ్మరి
శాఖ పేరు: మిర్యాలగూడ	
280662008630	బొల్లేడు సతీష్
శాఖ పేరు: మోకిలా	
236762001225	హనుమంత రావు బొర్రా
శాఖ పేరు: ముథోల్- ఆంధ్రప్రదేశ్	
204562005594	సిండే చంపత్ రావు
శాఖ పేరు: నందిగ్రామ్	
223262002603	పోచయ్య కుమ్మరి
223262002851	గొల్ల నాగులు
శాఖ పేరు: నరసంపేట	
092162032249	అనిల్ కందికొండ
092162037820	చెన్నయ్య గట్టి
శాఖ పేరు: నారాపూర్	
223357000108	మద్దుల శ్రీనివాస్ రెడ్డి
223362001315	చింతల నవీన్
శాఖ పేరు: నిర్మల్	
153362014463	మహ్మద్ హలీమ్ అహ్మద్
శాఖ పేరు: పెద్దపల్లి	
068362007887	బి రాజేందర్
శాఖ పేరు: రామచంద్రాపురం- మెదక్	
279562001846	మన్నె భూమేశ్వర్
శాఖ పేరు: సోలక్‌పూర్	
286562001493	చొప్పరి సత్యనారాయణ
286562001876	నందన బోయిన పద్మ
286562002099	నలగొప్పుల ప్రవంతి
శాఖ పేరు: షాద్‌నగర్	
379962005022	రమావత్ రాధిక
శాఖ పేరు: సిద్దిపేట	
069162021895	కొలుపుల కనకవ్వ
శాఖ పేరు: సింగపూర్	
221157000035	పెండ్యాల అఖిల్ రెడ్డి
221162001721	వడ్డెల రవీందర్
శాఖ పేరు: తాండూరు	
379862008639	పి అరుణ్ కుమార్
శాఖ పేరు: వికారాబాద్	
395862001093	మాణిక్యం ఒంటిల
395862003881	ముద్రావత్ లక్ష్మీ
శాఖ పేరు: వనపర్తి	
131162019140	రత్నావత్ గోపాల్
131162024447	గుజ్జుల కృష్ణయ్య
శాఖ పేరు: వరంగల్- కాజీపేట రోడ్డు	
230362003892	మహ్మద్ యాకూబ్ అలీ
శాఖ పేరు: జహీరాబాద్	
083662016564	యల్గోల ఆనంద్
శాఖ పేరు: కైకలూరు- ఆంధ్రప్రదేశ్	
377457000020	పాటూరు హేమంత్
శాఖ పేరు: కర్నూలు- తిలక్ నగర్	
465362000253	ఎం మహేష్
శాఖ పేరు: మోహతా	
103662003466	పెండ్ర చైతన్
శాఖ పేరు: రాయచూర్- శక్తి నగర్	
143062001748	రమేష్ ఆర్

తేది: 12.09.2025
ప్రదేశము: హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి, రంగారెడ్డి, వికారాబాద్, నల్గొండ, వరంగల్, హనుమకొండ, జనగాం, మెదక్, సంగారెడ్డి, పెద్దపల్లి, భద్రాద్రి (కొత్తగూడెం), కరీంనగర్, జగిత్యాల, జోగులాంబ (గద్వాల్), మహబూబ్ నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నిజామాబాద్, మహబూబాబాద్, నిర్మల్, రాజన్న (సిరిసిల్ల), సిద్దిపేట, యాదాద్రి భువనగిరి

సం/- అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరపున

జ్వరంతో బాలుడి మృతి

మంచిర్యాలక్రైం, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో తీవ్ర జ్వరంతో అనిరుధ్(5) అనే బాలుడు గురువారం మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం పెద్దంపేటకు చెందిన బొడ్డు రాజేందర్ రమ్య దంపతుల కుమారుడు అనిరుధ్ మూడు రోజుల నుంచి తీవ్ర జ్వరంతో బాధపడుతున్నాడు. తల్లిదండ్రులు లక్షెట్టిపేటలో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చూపించారు. వైరల్ జ్వరం కావడంతో అక్కడి వైద్యులు బాలుడికి చికిత్స అందించారు. బుధవారం రాత్రి తీవ్ర జ్వరంతో విరేచనాలు కావడంతో గురువారం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనిరుధ్ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందాడు.

రాయితీ సిలిండర్లు పట్టివేత

కాగజ్‌నగర్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ పట్టణం, మండలంలోని వివిధ హోటళ్లలో వంటకాలకు వినియోగిస్తున్న రాయితీ సిలిండర్లను ఎన్‌ఫోర్సుమెంటు అధికారులు పట్టుకున్నారు. గురువారం తహసీల్దార్ మధూకర్ ఆధ్వర్యంలో పలు హోటళ్లపై తనిఖీలు నిర్వహించారు. 17 సిలిండర్లను పట్టుకొని హోటల్ యాజమానులపై కేసు నమోదు చేసినట్టు ఎన్‌ఫోర్సుమెంటు అధికారులు రాజ్‌కుమార్, శ్రీనివాస్ తెలిపారు.

ఆర్థిక సాయం అందజేత

బెజ్జూరు, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): గోల్కొండ కాలనీకి చెందిన మండిగ బొంద్యాలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా గురువారం మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆదేశాలతో ఆయన అభిమానులు కుటుంబానికి రూ.2వేల నగదు, నిత్యావసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో అమీరొద్దీన్, శేఖర్, శౌకత్‌అలీ, తంగడిపల్లి మహేష్, పుల్లూరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

పీఎం కిసాన్ అందక పరేషాన్



ఏటా తగ్గుతున్న లబ్ధిదారుల సంఖ్య

- అమలు చేయక రైతుల అవస్థలు
- కొత్త వారికి పథకాన్ని వర్తింపజేయాలని వేడుకోలు

బెజ్జూరు, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయం అందించాలన్న ఉద్దేశంతో ప్రధానమంత్రి సమ్మాన్ నిధి పథకం ప్రారంభించింది. ఏడాదికి రూ.2వేలచొప్పున మూడు విడతల్లో రూ.6వేలు వారి ఖాతాల్లో జమ చేస్తోంది. 2019జనవరి 31వరకు కట్‌ఆఫ్ డేట్ విధించింది. అప్పటినుంచి కొత్తగా భూమికొనుగోలు చేసినా, వారసత్వంగా భూమి బదలాయింపు అయినా ఈ పథకం వర్తించదు. అప్పటి నుంచి జిల్లాలో 15మండలాల్లో కొత్తగా పాసుపుస్తకాలు పొందిన వారు, పట్టామార్పిడి చేసుకున్న వారు మొత్తం 1,620 మంది ఉన్నారు. జిల్లాలో ప్రస్తుతం 1.42లక్షలమంది పట్టా పాసుపుస్తకాలు కలిగి ఉన్నారు. నిబంధనల కారణంగా చాలామంది ఈ పథకాన్ని పొందలేక పోయారు. 2019జనవరి 31లోపుపట్టాలు ఉన్నవారు అర్హులుగా ప్రకటించినా సరైన అవగాహనలేక రైతులు దరఖాస్తులు చేసుకోలేదు. ఆ తర్వాత చేసుకున్నా మంజూరు కాలేదు. దీంతో ఏటా ఈ పథకం ద్వారా సాయం పొందుతున్న లబ్ధిదారుల సంఖ్య తగ్గుతూ వస్తోంది.

● పాతవారికే సాయం..

కేంద్రం ఈ ఏడాది ఫిబ్రవరిలో, ఇటీవల సాయాన్ని రైతుల ఖాతాలో జమ చేసింది. మూడో విడత ఈ ఏడాది చివర్లో విడుదల చేయనుంది. ఏటా ఈ పథకం లబ్ధిదారుల సంఖ్య తగ్గుతూ వస్తోంది. ఈసారైనా కొత్త వారికి సాయం అందేనా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. జిల్లాలో పాత రైతులు 33,363మంది మాత్రమే ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారు. ఇటీవల ప్రభుత్వం ఈ పథకంపై కఠిన నిబంధనలు పెడుతోంది. ఒక్క సమాచారం ఇవ్వకున్నా సాయం నిలిపివేస్తారు. రూ.10వేలకు పైగా పింఛను వచ్చే వారు, ప్రభుత్వ ఉద్యోగులు కిసాన్ సమ్మాన్ నిధికి అనర్హులు. కుటుంబంలో దంపతులకు వేర్వేరు గ్రామాల్లో భూమి ఉన్నా ఒకరికే ఈ పథకం వర్తిస్తుంది. ప్రజాప్రతినిధులు, విదేశాల్లో ఉన్నవారు, ఆదాయ పన్ను చెల్లింపుదారులకు ఈ సాయం వర్తించదు.

● విశిష్ట గుర్తింపు కార్డులపై ఆశలు..

పీఎం కిసాన్ సహాకేంద్ర పథకాలను వర్తిప జేసేందుకు రైతులకు విశిష్టగుర్తింపు కార్డులు ఇచ్చే విధానాన్ని చేపట్టిన విషయం తెలిసిందే. 11నం బర్లతో కూడిన విశిష్ట సంఖ్య కేటాయిస్తోంది. దీనికి రైతులు రిజిస్టర్ చేసుకోవాల్సి ఉంటుంది. రైతు వేదికల్లో ఏఈవోల వద్ద వివరాలు నమోదు చేసుకుంటున్నారు. విశిష్టసంఖ్య పొందితే సాయం అందుతుందని అంతా ఆశపడ్డా నిరాశే ఎదురైంది.

మార్గదర్శకాలు లేవు..

- నాగరాజు, వ్యవసాయ అధికారి, బెజ్జూరు



పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకంలో కొత్తవారికి సాయం అందించే విషయంలో కేంద్రం నుంచి ఎలాంటి మార్గదర్శకాలు రాలేదు. కేంద్రం 2019నుంచి కటాఫ్ తేదీ విధించింది. అప్పటి నుంచి కొత్తగా పాసు పుస్తకాలు అందిన వారికి పథకం అమలు కావడం లేదు. ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు రాగానే రైతులకు సమా చారం అందిస్తాం.

బ్యాంకు స్కామ్ కేసును ఛేదించిన పోలీసులు

మొత్తం బంగారం రికవరీ

వివరాలు వెల్లడించిన డీసీపీ భాస్కర్



వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ భాస్కర్

చెన్నూరు, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): చెన్నూరు ఎస్‌బీఐ 2 బ్యాంకులో జరిగిన గోల్డ్‌లోన్, నగదు స్కాంను పోలీసులు ఛేదించారు. 20 రోజుల క్రితం సంచలనం రేపిన ఈకేసులో ప్రధాన సూత్రధారి అయిన బ్యాంకు క్యాషియర్ నరిగె రవీందర్‌తో పాటు మొత్తంగా 45 మంది నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. 10 రోజుల క్రితం నిందితులు వివిధ ప్రైవేటు బ్యాంకుల్లో తాకట్టు పెట్టిన 15కిలోల 230 గ్రాముల బంగారాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మిగితా 5కిలోల 250 గ్రాములను గురువారం స్వాధీనం చేసుకున్నట్లు డీసీపీ భాస్కర్ పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన గురువారం జైపూర్ ఏసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. ఈ కేసులో ఇప్పటి వరకు 46 మంది నిందితులను అరెస్టు చేసి 20కిలోల 493 గ్రాముల బంగారాన్ని రికవరీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ బ్యాంకు కేసులో ఇప్పటి వరకు ఎస్‌బీఎఫ్‌సీ, ఇండేల్ మనీ, గోదావరి అర్బన్, ముత్తూట్ మనీ, ఐఐఎఫ్ఎల్ బ్యాంకుల్లో నిందితులు తాకట్టు పెట్టిన 15కిలోల 250 గ్రాముల బంగారంతో పాటు నగదును స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరు పర్చామన్నారు. జ్యుడిషియల్ కస్టడీలో ఉన్న నిందితులు, ప్రధాన సూత్రధారి బ్యాంకు క్యాషియర్ నరిగె రవీందర్, కొంగండి బీరేష్, కోదాటి రాజశేఖర్‌లను పోలీసు కస్టడీలోకి తీసుకుని మరోమారు విచారించామన్నారు. మంచిర్యాల,చెన్నూరులోని పలు ప్రైవేటు ఫైనాన్స్ కార్యాలయాల్లో నిందితులు తాకట్టు పెట్టిన బంగారాన్ని గురువారం రికవరీ చేశామన్నారు. మొత్తంగా 20కిలోల 500 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ బంగారాన్ని కోర్టులో డిపాజిట్ చేసి బ్యాంకుకు అందిస్తామన్నారు. ఈ కేసులో చాకచక్యంగా విధులు నిర్వహించిన జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, చెన్నూరు సీఐ దేవేందర్‌రావు, చెన్నూరు రూరల్ సీఐ బన్సీలాల్, శ్రీరాంపూర్ సీఐ వేణుచందర్, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ బాబురావు, ఎస్ఐలు సుబ్బారావు, శ్రీధర్, రాజేందర్, శ్వేత, సంతోష్, లక్ష్మీప్రసన్న, కోటేశ్వర్‌రావులతో పాటు కానిస్టేబుళ్లను డీసీపీ అభినందించారు.

మా బంగారం ఎప్పుడు ఇస్తారు...



బ్యాంకు అధికారులకు వినతిపత్రం ఇస్తున్న బాధితులు

చెన్నూరు, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి) : ఎస్‌బీఐ 2 బ్రాంచ్‌లో అవసరాల నిమి త్తం తాకట్టు పెట్టిన బంగారాన్ని ఎప్పుడు ఇస్తారో భరోసా కల్పించాలని గోల్డ్‌లోన్ బాధితులు వేడుకున్నాడు. గురువారం గోల్డ్‌లోన్ బాధితులు బ్యాంకుకు చేరుకుని సంబంధిత బ్యాంకు అధికారులకు తాకట్టు పెట్టిన బంగారాన్ని ఏ రోజున ఇస్తారో తెలపాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. బ్యాంకులో తాకట్టు పెట్టిన బంగారాన్ని బ్యాంకు అధికారులే కాజేశారని, కేసున నమోదు చేసిన పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకుని బంగారాన్ని రికవరీ చేశారన్నారు. రికవరీ అయిన బంగారాన్ని ఎప్పుడు అందిస్తారో చెప్పాలని బాధితులు డిమాండ్ చేశారు. వ్యక్తిగత పనులను పక్కన బెట్టి బ్యాంకు చుట్టూ తిరుగుతున్నా బ్యాంకు అధికారులు మాత్రం ఎలాంటి హామీ ఇవ్వడం లేదన్నారు.

50 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

సిర్పూర్(టి), సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని మద్దెలవాగు సమీపంలో గల రైస్‌మిల్‌కు గురువారం రాత్రి అక్రమంగా మూడు ఆటోలలో 50 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని తరలిస్తుండగా అధికారులు పట్టుకున్నారు. సమాచారం మేరకు సిర్పూర్(టి) తహసీల్దార్ రహిమోద్దీన్, ఎస్సై ఎం కమలాకర్‌లు అక్కడికి చేరుకొని బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. బియ్యం తరలిస్తున్న ముగ్గురుని అదుపులోకి తీసుకొని ఆటోలతో పాటు రైస్‌మిల్‌ను అధికారులు సీజ్ చేశారు.

బ్రిడ్జిపై నుంచి వ్యక్తి దూకే యత్నం..

కాపాడిన పోలీసులు

నస్పూర్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి) : శ్రీరాంపూర్ - బెల్లంపల్లి మధ్య గల జాతీయ రహదారిపై సీసీసీ బ్రిడ్జి మీద నుంచి గురువారం సాయంత్రం దూకే ప్రయత్నం చేసిన వ్యక్తిని నస్పూర్ పోలీసులు చాకచాక్యంగా కాపాడారు. పూర్తి వివరాల ప్రకారం కన్నెపల్లి మండలం నాయకంపేట గ్రామానికి చెందిన గోసుల దామోద ర్ కొద్ది రోజులుగా మతిస్థిమితం కోల్పోయి తిరుగుతున్నాడు. దామోదర్ గురువారం బ్రిడ్జి వద్దకు చేరుకుని అక్కడి నుంచి దూకేందుకు ప్రయత్నించాడు. ఇది గమనించిన కొందరు స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్సై ఉపేం దర్ రావుతో పాటు బ్లూకోల్ట్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సదరు వ్యక్తి దూకకుండా చర్యలు చేపట్టారు. దీంతో గంట పాటు అక్కడ టెన్షన్ వాతావరణం నెలకొంది. వెంటనే పోలీసులు టెంట్ హౌజ్ నుంచి గ్రీన్ మ్యాట్ తెప్పించి బ్రిడ్జి కింద పట్టుకున్నారు. ఇద్దరు కాని స్టేబుళ్లు ఆ వ్యక్తి వద్దకు నెమ్మదిగా వెళ్లి పట్టుకుని కిందకు దించారు. దీంతో అందరూ ఊపిరిపిల్చుకున్నారు. దామోదర్‌ను కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఎస్సై ఉపేందర్ రావు కృషి, బ్లూకోట్ కానిస్టేబుల్స్ అశోక్, చంద్రమోహన్, పోలీసుల సమయస్ఫూర్తిని పలువురు అభినందించారు.

ఎస్టీ జాబితా నుంచి లంబాడీలను తొలగించాలి




జైనూర్‌లో తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న ఆదివాసీ నాయకులు

జైనూర్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): ఇతర ప్రాంతాల నుంచి ఏజెన్సీకి వలస వచ్చి స్థిర పడిన లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని తుడుం దెబ్బ, ఆదివాసీ సంక్షేమ పరిషత్, రాయి సెంటర్ సార్మేడిలు గురువారం తహసీల్దార్ ఆడ బీర్షావ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు మధురాజ్ మాట్లాడుతూ ఆదివాసీల హక్కులను కాపాడేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని కోరుతు సుప్రీం కోర్టును ఆశ్రయించగా రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసిందని చెప్పారు. వాటిని, సుప్రీం కోర్టు ఆదేశాలను స్వాగతి స్తూ తగిన నివేదిక సమర్పించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో రాయి సెంటర్ సార్మేడిలు, ఆదివాసీ సంక్షేమ పరిషత్ నాయకులు ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు మధురాజ్, కార్యదర్శి ఆత్రం అర్జున్, మేస్రాం షేకు, దత్తు, ఆత్రం మోతిరాం, ఆత్రం సోమేశ్వర్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

కెరమెరి, (ఆంధ్రజ్యోతి): లంబాడీలకు ఎస్టీ ధ్రువ పత్రాలు జారీ చేయకూడదని ఆదివాసీ సంఘాల నాయకులు గురువారం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు కుడిమెత సోము, రాజ్ గోండ్ సేవా సమితి పెందుర్ మోతిరాం పలువురు మాట్లాడుతూ ఇతర ప్రాంతాల నుంచి ఇక్కడకు వలస వచ్చి వారు ఉద్యోగ, విద్యా రాజకీయ రంగాల్లో ఆధిపత్యం చెలాయిస్తున్నారని చెప్పారు. ఆదివాసీల హక్కులను కొల్లగొడుతున్నారని చెప్పారు. ఇది వరకే లంబాడీలకు ఇచ్చిన కుల ధ్రువీకరణ పత్రాలు రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.

ప్రణాళిక ప్రకారమే యూరియా పంపిణీ

ఆసిఫాబాద్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): జిల్లాకు కేటాయించిన యూరియాను ప్రణాళిక ప్రకారమే రైతులకు ఇబ్బందులు లేకుండా పంపిణీ చేస్తున్నామనిజిల్లా వ్యవసాయశాఖ అధికారి శ్రీనివాస్‌రావు తెలిపారు. స్థానికంగా గురువారం ఆయన మాట్లాడారు. జిల్లాకు 900 మెట్రిక్ టన్నుల యూరియా వారం రోజులలో రాబోతుందని ఇందుకు గాను ప్రణాళిక రుపొందించి అన్ని సొసైటీలతో పాటు 14 రైతువేదికలలో, ఆగ్రో సేవా కేంద్రాలలో రైతులకు సరిపడీ యూరి యా నిలువలను సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులకు నిబంధనల ప్రకారం ముందస్తుగా అందిస్తామని చెప్పారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు.



15 శాతం లాభాల వాటా ఇవ్వాలి

శ్రీరాంపూర్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): సింగరేణిలో పనిచేసే కాంట్రాక్ట్ కార్మికులకు 15 శాతం లాభాల వాటా పంపిణీ చేయాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియ న్(ఐఎఫ్‌టీయూ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డి. బ్రహ్మానందం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ వెంకన్న డిమాండ్ చేశారు. యూనియన్ ఆధ్వర్యంలో కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయాన్ని గురువారం కార్మికులు ధర్నా చేపట్టగా, వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పర్సనల్ డిపార్ట్‌మెంట్ ఈఈకి వినతిపత్రం అందించారు. కాంట్రాక్ట్ కార్మికులకు క్వార్టర్లు కేటాయించాలని, పండుగ సెలవులు మంజూరు చేయాలని, అన్ని హక్కులు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు రాసుద్దీన్, ఉపాధ్యక్షుడు మల్లికార్జున్, సహ కార్యదర్శి నాగేష్, రాష్ట్ర నాయకులు సంజీవ్, యాదగిరి, కృష్ణవేణి, బెల్లంపల్లి రీజియన్ ప్రధాన కార్యదర్శి టి శ్రీనివాస్, 200 మంది కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

మారుపేర్ల సమస్య పరిష్కరించాలి

శ్రీరాంపూర్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): మారుపేర్ల సమస్యను వెంటనే పరిష్కరించాలని ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ బి జనక్‌ప్రసాద్ డిమాండ్ చేశారు. యూనియన్ కార్యాలయంలో జరిగిన జాయింట్ కోర్ కమిటీ(జేసీసీ) సమావేశంలో ఆయన పలు అంశాలను ప్రస్తావించారు. సంస్థ సాధించిన లాభాల్లో 35 శాతం వాటా ప్రకటించి, చెల్లించే తేదీని చెప్పాలన్నారు. కోల్ ఇండియా ఉద్యోగుల మాదిరిగా పెర్క్స్‌పై ఆదాయపు పన్ను మినహాయింపు ఇవ్వాలని, సొంతింటి పథకం అమలు చేయాలని, మెడికల్ బోర్డు నిబంధనల్లో పారదర్శకత పాటించాలని, జూలై 30న నిర్వహించిన బోర్డును పునః పరిశీలించాలని, డిస్మిసల్ కార్మికులకు తిరిగి ఉద్యోగం ఇవ్వాలని కోరారు. ఇటీవల జారీ చేసిన బదిలీ ఉత్తర్వులను రద్దు చేయాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరారు. గుర్తింపు సంఘం ఎన్నికల సందర్భంగా ఎక్కువ ఉత్పత్తి సాధిస్తున్న ఏరియాల్లో ఐఎన్‌టీయూసీ విజయం సాధించిన తమ యూనియన్‌కు ఏఐటీయూసీతో సమాన ప్రాధా న్యం ఇవ్వాలన్నారు. అనంతరం ఆయా అంశాలను ప్రస్తావిస్తూ సింగరేణి సీఎండీ ఎన్. బలరాం, డైరెక్టర్(పా) గౌతమ్ పొట్రుకు లేఖ రాశారు. సమావేశంలో కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి, ధర్మపురి, సమ్మయ్య, శంకర్‌రావు, అన్ని ఏరియాల కేంద్ర ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, బ్రాంచ్ ఉపాధ్యక్షులు పాల్గొన్నారు.

సొంతింటి పథకం అమలు చేయిస్తాం



మాట్లాడుతున్న ఏఐటీయూసీ అధ్యక్షుడు సీతారామయ్య

శ్రీరాంపూర్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): సింగరేణిలో పనిచేసే కార్మికులకు సొంతింటి పథకం అమలయ్యేలా చూస్తామని ఏఐటీయూసీ అధ్యక్షుడు వి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కె. రాజ్ కుమార్ అన్నారు. నస్పూర్-శ్రీరాంపూర్ ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడారు. గుర్తింపు సంఘం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామన్నారు. సొంతింటి పథకం గురించి ఇప్పటికే యాజమాన్యం దృష్టికి తీసుకుపోగా, సాధ్యాసాధ్యాలపై కమిటీ వేసిందని, త్వరలో నిర్ణయం వెలువడుతుందన్నారు. ఇప్పటి వరకు జేఎంఈటీలకు తిరిగి ఉద్యోగాలు, మెరిట్ స్కాలర్ షిప్, అలవెన్సుల పెంపు, గని ప్రమాదంలో మరణించిన కుటుంబాల వారసులకు డిగ్రీతో క్లర్కు ఉద్యోగాలు, తదితర సమస్యలపై సర్క్యులర్లు వచ్చాయని చెప్పారు. ఈపీ ఆపరేటర్లకు పదోన్నతులు, ఇతర అంశాలు అనుమతి రావాల్సి ఉందని తెలిపారు. ఈ నెల 12, 13 తేదీల్లో సీఎండీ ఆధ్వర్యంలో స్ట్రక్చర్, జేసీసీ సమావేశాలు నిర్వహిస్తారన్నారు. ఈ సందర్భంగా తాము లాభాల వాటా, ట్రాన్స్‌ఫర్ పాలసీలో మార్పు, కార్పొరేట్ మెడికల్ బోర్డు ఏర్పాటు, యూనిఫాం ఖర్చుల కింద 12 వేల 500 ఇవ్వాలని కోరుతామని వివరించారు. అలాగే ప్రస్తుత అండర్‌గ్రౌండ్ బొగ్గు గనులు ఒక్కొ క్కటిగా మూతపడుతున్నందున నూతన బొగ్గు గను లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తామన్నారు. త మ యూనియన్ ఆధ్వర్యంలో సాధించిన హక్కులను తామే చేశామని ఐఎన్‌టీయూసీ నాయకులు చెప్పుకోవడం సిగ్గుచేటని తెలిపారు. పైగా తమ యూనియన్‌పై బురద జల్లడం ఎంతవరకు సమం జసమని వారు ప్రశ్నించారు. నూతన గనుల సాధనకు అన్ని కార్మిక సంఘాలతో కలిసి పోరాటం చేస్తామని వివరించారు. సమావేశంలో ఉప ప్రధాన కార్యదర్శి వైవీరావు, కేంద్ర కార్యదర్శి రాంచందర్, కేంద్ర ఉపాధ్యక్షుడు ప్రకాష్, బ్రాంచ్ కార్యదర్శి షేక్ బాజీసైదా, ఉపాధ్యక్షుడు కిషన్‌రావు, కాంట్రాక్ట్ కార్మిక సంఘం బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్‌ఖాన్, నాయకులు చంద్రశేఖర్, సురేష్, మల్లికార్జున్ పాల్గొన్నారు.

యాజమాన్యం జాప్యం చేయడం సరికాదు



మాట్లాడుతున్న సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు రాజారెడ్డి

మందమర్రిటౌన్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): సింగరేణి కార్మికుల సొంతింటి కల విషయంలో యాజమాన్యం జాప్యం చేయడం సరికాదని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి అన్నారు. మందమర్రి ఏరియాలోని కేకే 5 గని వద్ద బుధవారం ఆయన మాట్లాడారు. సింగరేణి వ్యాప్తంగా కార్మికులకు సొంతింటి కళకు సంబంధించి బ్యాలెట్ బాక్స్ విధానం తీసుకువచ్చామని, ఇందులో మెజార్టీ కార్మికులు సొంతిల్లు కావాలని ఓట్లు వేశారన్నారు. సింగరేణి విస్తరణ సందర్భంగా ఖాళీగా ఉన్న స్థలాలు అన్యాక్రాంత మవుతున్నాయన్నారు. వ్యాపారులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు నిర్మాణాలు చేసుకుని దర్జాగాజీవిస్తుంటే 30 నుంచి 40 సంవత్సరాలు సంస్థలో పనిచేసి కార్మికులు ఉద్యోగ విరమణ పొందిన తర్వాత రోడ్డుపై నిలబడే పరిస్థితి వచ్చిందన్నారు. సింగరేణి వ్యాప్తంగా 13600 ఎకరాల స్థల ఉందన్నారు. గతంలో ఈ ప్రాంతాల్లో నిర్మించుకున్న వారికి ఇళ్ల పట్టాలు ఇచ్చారని, ఇప్పుడు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కూడా ఇళ్ల పట్టాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉందన్నారు. సింగరేణి క్వార్టర్లను అయినా సొంతిల్లుగా ఇవ్వాలన్నారు. ఇప్పటికే 20 వేల క్వార్టర్ల కూలిపోయే దశలో ఉన్నాయని , ఈ క్వార్టర్ల నిర్మాణం చేపట్టినా వంద కోట్ల రూపాయలకు పైగా భారం పడుతుందని తెలిపారు. ప్రస్తుతం యాజమాన్యం దూర దృష్టితో ఆలోచించి 240 గజాల ఇళ్ల స్థలం లేదా ప్రస్తుతం కార్మికులు ఉంటున్న క్వార్టర్లను వారికే ఇవ్వడం ద్వారా కార్మికులకు మేలు జరుగు తుందన్నారు. ఇప్పటికే సీఐటీయూ స్థలా లతో పాటు ఏ బ్యాంకులు రుణాలు ఇస్తాయో అన్ని సేకరించామన్నారు. కార్మికులకు సొంతిల్లు వచ్చే వరకు సీఐటీయూ పోరాటాలు చేస్తుందని తెలిపారు. సమావేశంలో నాయకులు వెంకటస్వామి, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

సొంతింటి పథకం కోసం బ్యాలెట్ ఓటింగ్

మందమర్రిటౌన్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): కార్మికులకు సొంతింటి పథకం అమలు చేయాలని కోరుతూ సీఐటీయూ యూనియన్ చేపట్టిన బ్యాలెట్ ఓటింగ్‌కు కార్మికుల నుంచి స్పందన లభించింది. గురువారం ఏరియాలోని కేకే 5 గనిపై బ్యాలెట్ ఓటింగ్ పెట్టగా 500 మందికి పైగా కార్మికులు ఇళ్లు కావాలని ఓట్లు వేశారు. సొంతింటి పథకాన్ని సింగరేణి సంస్థ వెంటనే అమలు చేయాలని కార్మి కులు కోరారు. కాగా సింగరేణి వ్యాప్తంగా బ్యాలెట్ ఓటింగ్ జరు గుతుందని సీఐటీ యూ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

కాసిపేట, (ఆంధ్రజ్యోతి): గని కార్మికులకు సొంతింటి పథకంపై సీఐటీయూ ఆధ్వర్యంలో కాసిపేట 1, 2 గనులపై సొంతిల్లు కావాలా, సింగరేణి క్వార్టర్ కావాలా అనే దానిపై బ్యాలెట్ ఓటింగ్ నిర్వహించారు. సీఐటీయూ 2వ గని అసిస్టెంట్ పిట్ సెక్రటరీ దనిశెట్టి సురేష్‌వర్మ మాట్లాడుతూ కార్మికులకు యాజమాన్యం సొంతింటి పథకం అమలు చేసి ఇంటి నిర్మాణానికి వడ్డీ లేని రుణం మంజూరు చేయాలన్నారు. గురు, శుక్రవారాల్లో మైన్స్, డిపార్టుమెంట్లలో బ్యాలెట్ ఓటింగ్ నిర్వహిస్తున్నామన్నారు. వెంటనే యాజమాన్యం సొంతింటి పథకం అమలు చేయాలన్నారు. 1140 మంది కార్మికులు ఉండగగా 610 మంది ఓటింగ్‌లో పాల్గొన్నారు. కాసిపేట 2వ గనిలో 860 మంది ఉండగా 565 కార్మికులు ఓటింగ్ ద్వారా అభిప్రాయం తెలియజేశారన్నారు. కార్యక్రమంలో పిట్ సెక్రటరీ దెబ్బటి తిరుపతి, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ నాగవల్లి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాలలో శాంతి భద్రతలు కాపాడాలి

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు విజిత్ కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న విజిత్ రావు

నస్పూర్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి) : మంచిర్యాల నియోజకవర్గంలో శాంతి భద్రతలపై ప్రభుత్వం, పోలీస్ శాఖ ఉన్నతాధికారులు దృష్టి సారించి శాంతి భద్రతలను కాపాడాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నడిపెల్లి విజిత్‌కుమార్ కోరారు. నస్పూర్ ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో మంచిర్యాలలో మంచి అనే విధానం చెదిరిపోయిందని, గుండాయిజం, అవినీతి, అక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. సీసీసీ కార్నర్‌లో ఫ్లెక్సీల వివాదం, పోలీస్‌స్టేషన్ ఎదుట జరిగిన సంఘటనలో బీఆర్ఎస్ కార్యకర్తలపైనే అక్రమ కేసులు పెట్టారన్నారు. పోలీస్‌స్టేషన్ వద్దనే కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ నాయకులపై దౌర్జన్యం చేసి కొట్టినా పట్టించుకోలేదన్నారు. యూత్ విభాగం నాయకుడు కాటం రాజును తీవ్రంగా కొట్టారని, తమపై దాడి చేసారని ఫిర్యాదు చేసిన పోలీసుల స్పందన నామ మాత్రంగా ఉందన్నారు. జరిగిన ఘటనలపై విచారణ జరిపించి నియోజక వర్గంలో శాంతి భద్రతలను కాపాడాలని విజిత్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు వంగ తిరుపతి, పవన్ కుమార్, కాటం రాజు, రఫీక్, రాంచందర్, సత్తయ్య, మోహన్, గరిసె భీమయ్య, దగ్గుల మధు, తిరుపతి, జనార్ధన్ పాల్గొన్నారు.

●కాంగ్రెస్ నాయకుల దాడికి గురైన బీఆర్ఎస్ యూత్ విభాగం నాయకుడు కాటం రాజును గురువారం నస్పూర్‌లో నడిపెల్లి విజిత్ కుమార్ పరామర్శించారు. ఆయన నివాసంలో కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

'మాజీ ఎమ్మెల్యే రెచ్చగొట్టే ధోరణి మానుకోవాలి'



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

మంచిర్యాలక్రైం, సెప్టెంబరు11 (ఆంధ్రజ్యోతి): మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు కాంగ్రెస్ నాయకులను రెచ్చగొట్టే ధోరణిని మానుకోవాలని సింగిల్ విండో డైరెక్టర్ ధరణి మధు, కాంగ్రెస్ నాయకులు సంపత్‌రెడ్డి అన్నారు. ప్రేంసాగర్‌రావు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ఫ్లెక్సీలకు అడ్డుగా బీఆర్ఎస్ నాయకులు తమ ఫ్లెక్సీలను పెట్టి గొడవలు సృష్టిస్తున్నారన్నారు. నస్పూర్‌లో ఎన్నడూ లేని విధంగా హిందూ ఉత్సవ కమిటీ సమావేశానికి వినాయక నిమజ్జనం మహోత్సవంలో బీఆర్ఎస్ నాయకులు అల్లర్లు సృష్టించడమే పనిగా పెట్టుకున్నారన్నారు. బేర సత్యనారాయణపై ఉన్న కేసులను దృష్టిలో పెట్టుకొని అతడిని బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. పట్టణ అధ్యక్షుడు తూముల నరేశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సోదారి తిరుపతి, జిల్లా అధ్యక్షుడు రావుల అనిల్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు రజిత, పద్మ, వసుంధర, మహేశ్వరీ పాల్గొన్నారు.

అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా మారాలి

అశోక్ కుమార్ (డీఎంఎస్)

ఫైటింక్లయిన్‌కాలనీ, సెప్టెంబరు 11(ఆంధ్రజ్యోతి): సింగరేణి రెస్క్యూ అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభను చాటిందని, ఆఖ్యాతిని నిలుపుకోవాలంటే రెస్క్యూలో వచ్చిన మార్పులను ఎప్పటికప్పుడు అందిపుచ్చుకోవాలని సౌత్ సెంట్రల్ జోన్ డైరెక్టర్ ఆఫ్ మైన్ సేఫ్టీ అశోక్ కుమార్ సూచించారు. రెండు రోజుల పాటు రామగుండంలో జరిగిన సింగరేణి జోనల్ రెస్క్యూ పోటీలు గురువారంతో ముగిసాయి. ముగింపు కార్యక్రమం గురువారం రాత్రి రామగుండంలోని ఎన్‌సీవోఏ క్లబ్‌లో జరిగింది. 54వ జోనల్ రెస్క్యూ పోటీల విజేతగా ఆర్జీ-2, 3, ఏపీఏ జట్టు నిలిచింది. రెండు రోజుల పాటు జరిగిన పోటీల్లో అత్యంత ప్రతిభ కనబర్చి ఓవరాల్ ఛాంపియన్ షిప్ సాధించింది. భూపాలపల్లి ద్వితీయ స్థానంలో నిలిచింది. శ్రీరాంపూర్ జట్టు తృతీయ స్థానాన్ని సాధించింది.

ప్రమాదకరంగా పశు వైద్యశాల



పెచ్చులు ఊడిపోయిన స్లాబు



శిథిలావస్థకు చేరిన భీమిని పశువైద్యశాల

- ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి
- బిక్కు బిక్కు మంటూ సేవలందిస్తున్న వైద్య సిబ్బంది
- పెచ్చులూడుతున్న స్లాబు
- వర్షాకాలంలో దయనీయం
- నూతన భవనం నిర్మించాలని రైతుల డిమాండ్
- చినుకు పడితే కారుతున్న నీరు

భీమిని, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి) : మండలంలో పశు వైద్యశాల శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారింది. కురిసే స్లాబు, బీటలు వారిన గోడలు, చిన్న పాటి వర్షాలకే నీళ్ల కారడంతో వైద్య సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రంలోని పశువైద్యశాల శిథిలావస్థకు చేరడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతందోనని సిబ్బంది భయం భయంగా విధులు నిర్వహించాల్సి వస్తోందని వాపోతున్నారు. 28 ఏళ్ల క్రితం భవనం నిర్మించారు. అప్పుడే స్లాబు భాగం శిథిలమై పెచ్చులు పెచ్చులుగా ఊడి పడుతుండడంతో సిబ్బంది ఆందోళన చెందుతున్నారు.

● ఉరుస్తున్న గదులు...

1997లో ఇక్కడి పశువైద్యశాల భవనం నిర్మించారు. చిన్నపాటి వర్షాలకు స్లాపు పైభాగంలో నీరు పిచ్చి మొక్కలు మొలిచి కురుస్తుంది. దీంతో రికార్డులు, పశువుల మందులు సైతం తడిచిపోతున్నాయి. దీంతో డాక్టరుతో పాటు సిబ్బంది ఆసుపత్రికి వచ్చే రైతులు కనీసం నిలుచునే పరిస్థితి లేదు. ఈ ప్రాంతంలో గొర్రెలు, మేకలు, పశువులకు ప్రసిద్ధి. డబుల్ రోడ్డు నిర్మాణంలో రోడ్డు నిర్మించడంతో పశువైద్యశాల రోడ్డుకు కిందకు అవ్వడంతో పశువైద్యశాలకు వెళ్లాలంటే ఇబ్బందులు తప్పడం లేదు. ప్రభుత్వం సత్వరమే స్పందించి నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని రైతులు కోరుతున్నారు.

ప్రతిపాదనలు పంపించాం...

-కిరణ్ కుమార్, పశువైద్యాధికారి, భీమిని



భవనం శిథిలావస్థకు చేరిన విషయం జిల్లా ఉన్నతాధికారులకు తెలియజేశాం. నూతన భవనానికి ప్రతిపాదనలు పంపించాం. పశువైద్యశాలలో విధులు నిర్వహించాలంటే ఎప్పుడు ఏం జరుగుతుందో అని ఆందోళన కలుగుతోంది.

పరిశ్రమల్లో రక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి

చెన్నూరు, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి) : పరిశ్రమల నిర్వహకులు పరిశ్రమల్లో రక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని రాష్ట్ర కార్మిక, ఉపాధి గనుల శాఖ మంత్రి వివేక్‌వెం కటస్వామి పేర్కొన్నారు. గురువారం హైద్రాబాద్‌లోని జూబ్లిహిల్స్‌లో కెమికల్, ఫార్మాస్యూటికల్ పరిశ్రమల్లో ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. పాశమైలారం సిగాచి ప్రమాదం అందరికి ఒక పాఠం కావాలని, కేవలం రూ. 20 లక్షలతోనే ఆ ప్రమాదం నివారించవచ్చని, కానీ నిర్లక్ష్యం కారణంగా 53 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

తాండూర్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని రేచిని రోడ్డు రైల్వేస్టేషన్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి (60) బల్లార్షా నుంచి మంచిర్యాల వైపు వెళ్లే రైలులో నుంచి పడి మృతి చెందాడని రైల్వే హెడ్ కానిస్టేబుల్ సురేష్‌గౌడ్ తెలిపారు. రైలు నుంచి పడి మూడు రోజులు అవుతుందని, ఎలాంటి ఆధారాలు లేవని తెలిపారు. సమాచారం తెలిస్తే 9948481902, 8712658596లో తెలపాలన్నారు.

మోతాదుకు మించి రసాయన ఎరువులు వాడొద్దు

కాసిపేట, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి) : రైతులకు మోతాదుకు మించి రసాయన ఎరువులు వాడవద్దని బెల్లంపల్లి ఏడీఏ రాజనరేందర్ అన్నారు. గురువారం గురువాపూర్‌లో రైతులకు పత్తి పంటపై అవగాహన కల్పించారు. ప్రస్తుతం పత్తి పంట పూత, కాత దశలో ఉందని, దీన్ని చీడపీడల బారి నుంచి కాపాడుకునేందుకు రైతుకు మోతాదుకు మించి రసాయన ఎరువులు వాడవద్దన్నారు. సేంద్రీయ ఎరువులు వాడాలన్నారు. యూరియాను ఎక్కువగా వాడకుండా యూరియాకు బదులు నానో యూరియా ప్లస్ వాడాలన్నారు.

సీఎంఆర్ బకాయిలపై సర్కారు సీరియస్..

(5వ పేజీ తరువాయి)

మిల్లర్లు సీఎంఆర్ చేసి తిరిగి అందించాలి. బియ్యాన్ని ఎఫ్‌సీఐ నుంచి రాష్ట్ర పౌరసరఫరాల శాఖకు అప్పగిస్తే రేషన్ షాపుల్లో లబ్దిదారులకు పంపిణీ చేస్తారు. అయితే ధాన్యం తీసుకుంటున్న మిల్లర్లు... బియ్యం మాత్రం ఇవ్వడం లేదు. ఈ క్రమంలో మిల్లర్లపై క్రిమినల్ కేసుల నమోదు, రెవెన్యూ రికవరీ (ఆర్ఆర్) చట్టం అమలు చేశారు. జిల్లాలో సీఎంఆర్ కోసం ఇచ్చిన ధాన్యం 56,000 మెట్రిక్ టన్నులు పక్క దారి పట్టగా, రూ. 218 కోట్ల పై చిలుకు విలువగల బియ్యం మాయమైనట్లు తెలుస్తోంది. ధాన్యం పక్కదారి పట్టించిన 23 మిల్లులపై ఇప్పటి వరకు ఆర్ఆర్ యాక్టు ప్రయోగించగా, మొండి బకాయిలున్న మరో 19 మి ల్లుపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు. తాజాగా దండేపల్లి మండలం పెద్దపేట గ్రామంలోని వెంకటరమణ రైస్ మిల్లు యాజమాన్యంపై ఈ నెల 8న కేసులు నమోదు అయ్యాయి. వివిధ సీజన్లలో మిల్లు యాజమాన్యం బకాయిల విలువ రూ. 7 కోట్ల 60వేల పై చిలుకు ఉండగా, సివిల్ సప్లై అధికారుల ఫిర్యాదుతో పోలీసులు క్రిమినల్ కేసు నమోదు చేశారు. త్వరలో మరిన్ని మిల్లులపై చట్టపరమైన చర్యలు చేపట్టేందుకు అధికారులు సన్నద్దమవుతున్నారు. బియ్యం ఇవ్వని మిల్లులకు జరిమానా, వడ్డీ కలిపి చెల్లించాలంటూ ప్రభుత్వం నుంచి ఆదేశాలు జారీ కావడంతో ధాన్యం విలువకు వడ్డీతో సహా లెక్కలు గట్టి వసూలు చేస్తున్నారు. అయినప్పటికీ చాలా మంది మిల్లర్లు మొండి కేస్తుండ టంతో వారి కుటుంబ సభ్యుల పేరిట ఉన్న స్థిరాస్థుల ను సైతం జప్తు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇదిలా ఉండగా 2023-24 రబీ సీజన్‌కు సంబంధించి 84 శాతం సీఎంఆర్ రికవరీ కాగా, 2024-25 ఖరీఫ్ సీజన్‌లో 61 శాతం, 2024-25 రబీ సీజన్‌లో 10 శాతం మేర సీఎంఆర్ రకవరీ జరిగింది.

కఠిన చర్యలకూ అవకాశం...!

సీఎంఆర్‌కు సంబంధించిన ధాన్యం బకాయిలు ఉన్న మిల్లర్లపై కఠిన చర్యలకూ ప్రభుత్వం సిద్ధపడుతున్నట్లు తెలుస్తోంది. రూ. కోట్లలో బకాయిలు ఉన్న మిల్లులపై ఇప్పటికే పలు రకాల చర్యలు చేపట్టగా, అవసరమైన పక్షంలో ఈడీ (డైరెక్టరేట్ ఆఫ్ ఎన్‌ఫోర్స్‌మెంట్) విచారణ కూడా జరిపించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో కొందరు మిల్లర్లు అప్రమత్తమై బకాయిలు చెల్లిస్తుండగా, మిగతా వారు కూడా దారిలోకి వస్తారనే భావనలో అధికారులు ఉన్నారు. రూ. కోట్లలో బకాయిలున్న మిల్లర్లు మాత్రం తమకున్న పలుకు బడిని ఉపయోగించి, కేసులు, ఆర్ఆర్ యాక్టు ముప్పు నుంచి తప్పించుకొనే ప్రయత్నం చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

యూరియా కోసం రైతుల బారులు

మందమర్రిరూరల్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పాత బస్టాండ్‌లో గల ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం వద్ద గురువారం యూరియా కోసం రైతులు బారులు తీరారు. ఏవో కిరణ్మయి మాట్లాడుతూ రైతులకు పూర్తిస్థాయిలో యూరియా అందేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఏఈవోలు తిరుపతి, కనక రాజు పాల్గొన్నారు.

చెన్నూరు : మండలంలోని పొక్కూరు గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో 222 యూరియా బస్తాలు వచ్చాయి. యూరియా బస్తాలను వ్యవసాయ శాఖ అధికారులు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఒక్కో రైతుకు ఒక్కోయూరియా బస్తాను పంపిణీ చేశారు. యూరియా బస్తాల కోసం క్యూలైన్‌లో నిల్చోలేక రైతులు మహిళలు పడిగాపులు కాశారు.



యూరియా కోసం క్యూలైన్‌లో ఉన్న రైతులు

నిరంతర కృషితోనే ఉన్నత స్థాయికి ఎదుగుతారు



విద్యార్థులను సన్మానిస్తున్న ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దుర్గాప్రసాద్

మంచిర్యాల కలెక్టరేట్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి) : నిరంతర కృషితోనే ఉన్నత స్థాయికి ఎదుగుతారని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దుర్గా ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం మంచిర్యాల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న దుర్గం శంకర్, ఆకుదారి రామ్‌భూపాల్‌ను గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం శ్రమిస్తేనే విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకుంటారన్నారు. కష్టంతో కాకుండా ఇష్టపడి చదవాలని, ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్ధేశించుకుని లక్ష్యసాధన కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమాధి కారి కుమారస్వామి తదితరులుపాల్గొన్నారు.

అటవీ అమరవీరుల త్యాగాలు మరువలేనివి

బెల్లంపల్లి, సెప్టెంబరు11 (ఆంధ్రజ్యోతి): అటవీ అమరవీరుల త్యాగాలు మరువ లేనివని ఎఫ్ఆర్‌వో పూర్ణచందర్ అన్నారు. గురువారం జాతీయ అటవీ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని బెల్లంపల్లి రేంజ్ కార్యాలయంలో అమరవీరులకు నివాళులు అర్పించారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌వో గౌరి శంకర్, ప్రవీణ్ నాయక్, ఎఫ్‌డీవో శంకర్‌రావు, యుగేందర్, కుమారస్వామి, గోపి క్రిష్ణ, భాస్కర్, శ్రీధర్, వెంకటేశ్ పాల్గొన్నారు.

దండేపల్లి : తాళ్లపేట అటవీ రెంజ్ కార్యాలయంలో గురువారం అధికారులు, సిబ్బంది వేడుకలను ఘనంగా నిర్వహించారు. అటవీ అమరవీరుల చిత్రపటాలకు ఎఫ్ఆర్‌వో సుష్మరావు, సిబ్బంది పూలమాల వేసి ఘనంగా నివాళ్లుర్పించారు. ఎఫ్ఆర్‌వో సుష్మరావు మాట్లాడారు. కార్యక్రమంలో డిఆర్వోవోలు సాగరిక, పోచమల్లు, ఎఫ్ఎస్‌వో రాజేందర్, గోవింద్, ఎఫ్‌బీవోలు అనిత, కృష్ణమూర్తి, నాగేందర్, శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.

జైపూర్ : జైపూర్‌లోని నీలగిరి ప్లాంటేషన్‌లో అడవుల రక్షణకు పాటుపడి అమరులైన అటవీ అధికారులకు, సిబ్బందికి నివాళులర్పించారు. డివిజనల్ మేనేజర్ శ్రీశ్రావణి, మంచిర్యాల రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్ గోగు సురేష్‌కుమార్, డిప్యూటి మేనేజర్ నరేష్ పాల్గొన్నారు.

జన్నారం: అమరవీరుల సేవలు మరువలేనివని అటవి డివిజనల్ అధికారి రామ్మోహన్ అన్నారు. జాతీయ అటవి అమరవీరుల దినోత్సవం సందర్భంగా అటవి డివిజన్ కార్యాలయంతో పాటు తాళ్లపేట రేంజ్ కార్యాలయంలో అమరవీరుల దినోత్సవాన్ని నిర్వహించారు.

జీఎం కార్యాలయం ఎదుట బీఎంఎస్ ధర్నా



జీఎం కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న బీఎంఎస్ నాయకులు

మందమర్రిటౌన్, సెప్టెంబరు11 (ఆంధ్రజ్యోతి): కార్మికుల ప్రధాన డిమాండ్లను పరిష్కరించాలని సింగరేణి పరిరక్షణ చేపట్టాలని కోరుతూ గురువారం స్థానిక జీఎం కార్యాలయం ఎదుట బీఎంఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అంతకుముందు జాతీయ రహదారి నుంచి జీఎం కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. బీఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సత్తయ్య మాట్లాడుతూ సింగరేణిలో కార్మికుల ప్రదాన డిమాండ్లను యాజమాన్యం పరిష్కరించాలన్నారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఇన్‌చార్జి జీఎం విజయ్‌ప్రసాద్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమేశ్, ప్రదీప్‌కుమార్, వీరన్న, ఊరకొండ తిరుపతి, మంద రజి నికాంత్, రాజమల్లు, నరేశ్, రవి సాగర్, తుపాకుల శ్రీనివాస్, శనిగారపు శ్రీనివాస్, మహిళా ప్రతినిధులు సంగీత, వసంత, కమల, లక్ష్మీ, విజయ, నాగమణి, లక్ష్మీ పాల్గొన్నారు.

అడవి పంది దాడిలో మహిళకు గాయాలు

కోటపల్లి, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి) :మండలంలోని వెంచపల్లి గ్రామంలో గు రువారం అడవి పంది దాడిలో బొల్లవైన మధునక్క అనే మహిళకు తీవ్ర గాయాల య్యాయి. మధునక్క ఇంటి వెనకాల పెరట్లో మొక్క జొన్నతోటలో పందులు పడడంతో సదరు మహిళ వాటి కొట్టేందుకు వెళ్లింది. దీంతో ఒక్కసారిగా అడవి పంది మధునక్కపై దూకి దాడి చేసి గాయపర్చినట్లు బాధితురాలు కుటుంబీకులు తెలిపారు. చేతికి తీవ్ర గాయం కాగా చెన్నూరు ఆసుపత్రికి తరలించారు.

మనిషి జీవించే హక్కును కోల్పోవద్దు

చెన్నూరు, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి) : మనిషి జీవించే హక్కును కోల్పోవద్దని తెలంగాణ సైకాలజిస్టు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రంగు వేణుకుమార్, రాష్ట్రపతి అవార్డు గ్రహీత గుండేటి యోగేశ్వర్‌లు పేర్కొన్నారు. గురువారం చెన్నూర్‌లోని తెలంగాణ మైనార్టీ బాలుర జూనియర్ కళాశాలలోని విద్యార్థులకు ఆత్మహత్యల నివారణ, జీవన నైపుణ్యాలు, ఆత్మ విశ్వాసమే మహాబలం అనే అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు అడి గిన సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్ర మంలో ప్రిన్సిపల్ సమ్మయ్య, అధ్యాపకులు సదానందం, రమేష్, రఘునాథ్, సతీష్, ప్రభాకర్, కౌసర్ బేగం, రాణి పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం

దండేపల్లి సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్న మండలం నెల్కివెంకటాపూర్ ఎంపీపీఎస్ పాఠశాల ఉపాధ్యాయుడు అ జ్మీర శివకుమార్‌ను వెంకటాపూర్‌లో గురువారం పాఠశాలోని విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గ్రామస్థులు గొంటి మహేందర్, వనపర్తి రవి, పిట్టల తిరుపతి, వనపర్తి శ్రీకర్, నెల్కి మనోహర్ పాల్గొన్నారు.

పత్తి కొనుగోళ్లకు ఏర్పాట్లు చేయాలి

కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల కలెక్టరేట్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో పత్తి కొనుగోలు ప్రక్రియకు రైతులను సిద్ధం చేయాలని కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. గురువారం కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సీసీఐ ద్వారా 4 పత్తి కొనుగోలు కేంద్రాలు, 11 జిన్నింగు మిల్లులను ప్రతిపాదించామన్నారు. ఒక్క రోజుకు 20 వేల క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేస్తారన్నారు. పత్తి కొనుగోలు, బిల్లుల చెల్లింపులకు ఆధార్‌కార్డు ఐరిస్, వేలిముద్రలు అనుసంధానం జరిగి ఉండాలన్నారు. పోలీసు, రవాణా శాఖల ఆధ్వర్యంలో కొనుగోలు చేసిన పత్తిని రవాణా చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అక్టోబరు 1 నుంచి 31 వరకు రైతులకు కొనుగోలు ప్రక్రియపై అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రయ్య, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మార్కెటింగ్ అధికారి షాబొద్దీన్, జిల్లా వ్యవసాయాధికారి సురేఖ, రవాణా అధికారి సంతోష్‌కుమార్, సీసీఐ ప్రతినిధులు, జిన్నింగు మిల్లుల యాజమానులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ కుమార్ దీపక్

అభివృద్ధి పనులను గడువులోగా పూర్తి చేయాలి

జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తిచేసే విధంగా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం కలెక్టర్ సమావేశ మందిరంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛభారత్ కింద చేపట్టిన మరుగుదొడ్ల, మూత్రశాలల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలన్నారు. డీఆర్‌డీవో కిషన్, డీపీవో వెంకటేశ్వర్‌రావు, జిల్లా సంక్షేమాధికారి రౌఫ్ ఖాన్, గిరిజన అధికారి జనార్ధన్, ఇంజనీరింగ్ అధికారి రామ్మోహన్ పాల్గొన్నారు.

పెద్దపేటలో వైద్య శిబిరం

దండేపల్లి సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పెద్దపేట గ్రామానికి చెందిన బోడ్డు అనిరుధ్(5) జ్వరంతో గురువారం మృతి చెందడంతో వైద్య శాఖాధికారులు కదిలారు. బాలుడు రెండు రోజులుగా తీవ్ర జర్వంతో బాధపడుతూ మంచిర్యాల ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. స్పందించిన డీఎం హెచ్‌వో డాక్టర్ అనిత ఆదే శాల మేరకు పెద్దపేట గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. అనంతరం గ్రామంలో 72 మందికి వైద్య పరీక్షలు చేయగా ఐదుగురి జ్వర పీడితులుగా గుర్తించారు. మలేరియా, డెంగ్యూ కేసులు లేదన్నారు. ఆర్ఎస్ పద్మ, క్రాంతికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

ఇష్టపడి చదవాలి..

జైపూర్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదువుకోవాలని ఆర్‌జేడీ సత్యనారాయ ణరెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలోని ఏ ఎక్స్‌ఎల్ ల్యాబ్‌ను సందర్శించారు. విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులను ప్రశ్నలు అడిగి సమాధానాలను రాబట్టారు. డీఈవో యాదయ్య, ఎంఈవో శ్రీనివాస్, ప్రధా నోపాధ్యాయుడు శ్రీనివాస్ ఉన్నారు.

రోడ్లు, మురికి కాలువలను శుభ్రం చేయాలి

తాండూర్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి) : గ్రామాల్లో ప్రతి రోజు రో డ్లు, మురికి కాలువలను శుభ్రం చేయాలని మండల పంచాయతీ అధి కారి అనిల్‌కుమార్ సూచించారు. గురువారం మండలంలోని కిష్టంపేట, గోపాల్‌నగర్ గ్రామపంచాయతీల్లో పర్యటించారు. పంచాయతీ రికార్డులను తనిఖీ చేశారు. రికార్డులను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలన్నారు. తడి, పొడి చెత్తను వేరు చేయాలని, వ ర్షాకాలంలో అంటు వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నా రు. నీటి ట్యాంకులను శుభ్రం చేసి క్లోరినేషన్ చేయాలన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి త్వరగా నిర్మాణాలను పూర్తి చే సుకోవాలని లబ్దిదారులకు సూచించారు. ఆయన వెంట పంచాయతీ కా ర్యదర్శులు ఉదయ్‌రామ్ ప్రసాద్, లక్ష్మణ్, సిబ్బంది ఉన్నారు.

సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు

దండేపల్లి సెప్టెంబరు11 (ఆంధ్రజ్యోతి): రైతులకు రాయితీపై వ్యవసాయ పనిముట్లను అందజేస్తామని దండేపల్లి మండల వ్యవసాయాధికారి గోర్ల అంజిత్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 40 నుంచి 50శాతం రాయితీపై వ్యవసాయ యంత్రాలు, పనిముట్లు అందజేసేందుకు గాను దరఖాస్తులు తీసుకుంటున్నట్లు తెలిపారు. బ్యాటరి స్ప్రేయర్లు, పవర్ స్ప్రేయర్లు, రోటివేటర్లు, సీడ్, ఫెర్టిలైజర్ డ్రిల్, ట్రాక్టర్ ఇంటీరియల్స్, బ్రెస్ కట్టర్, పవర్‌వీడర్, పవర్ ట్రిల్లర్‌లు కేటగిరీల వారిగా వెయ్యి నుంచి లక్ష రూపాయల వరకు సబ్సిడీపై అందిస్తామని తెలిపారు. మండల పరిధిలోని రైతులు ఈనెల 15లోపు అప్లికేషన్ ఫారం తో పాటు పట్టా పాసు పుస్తకం, ఆధార్‌కార్డు, బ్యాంక్ పాసుబుక్కు, ట్రాక్టర్ ఆర్‌సీలను ఏఈఓకుగాని, ఏఓకు గాని సమర్పించాలి.

కోటపల్లి: సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు 40-50 శాతం సబ్సిడీపై అందుబాటులో ఉన్నాయని కోటపల్లి వ్యవసాయాధికారి మార్క్ గ్లాడ్‌స్టన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల రైతులు పట్టా దారుపాసు పుస్తకం, ఆధార్‌కార్డు, బ్యాంకు ఖాతా, జిరాక్స్, పాస్ పోర్టుసైజ్ ఫొటోతో దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

హాజీపూర్: సబ్సిడీపై వ్యవసాయ యంత్రాలు, పనిముట్లు అందేస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి క్రిష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని రైతులు ఈనెల 15లోపు ట్రాక్టర్ ఆర్‌సీలను ఏఈవోకుగాని, ఏవోకు గాని సమర్పించాలన్నారు.

భీమారం : రాయితీపై వ్యవసాయ పనిముట్లు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయాధికారి ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత పత్రాలు తీసుకుని ఈ నెల 15లోగా వ్యవసాయ కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలన్నారు.



వైద్య శిబిరానికి స్పందన



పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

ఆసిఫాబాద్‌రూరల్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): ఆసిఫాబాద్ మండలం లోని మారుమూల గిరిజన గ్రామామైన కౌడియన్ మోవాడ్‌లో ఆడ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని 20 మంది నుంచి రక్త నమూనాలను సేకరించి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి వెంకటేష్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వైద్య శిబిరంలో సూపర్‌వైజర్ సరిత, ఉత్తం, ఎంఎల్‌హెచ్‌పీ మౌనిక, ఏఎన్‌ఎం రాధ పాల్గొన్నారు.

జైనూర్, (ఆంధ్రజ్యోతి): స్థానిక మార్కెట్ కమిటీ యార్డులో హైదరాబాదుకు చెందిన ఆకార్ ఆశ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన వైద్య శిబిరానికి స్పందన లభించింది. మార్కెట్ కమిటీ చైర్మన్ కుడిమెత విశ్వనాథ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో సీఐ వెల్పుల రమేశ్, ఎస్సై రవికుమార్, వైద్యాధికారులు నాగర్ గోజే అశోక్, వెంకన్న సీహెచ్‌వో రాజు, హెచ్ఈవో దిలీప్ కుమార్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పరిశీలించి.. సూచనలు చేసి..

రెబ్బెన, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): సింగరేణి పర్యావరణ, అటవీ శాఖ సలహాదారు మోహన్ పరిగన్ గురువారం బెల్లంపల్లి ఏరియాలోని అటవీ భూములను పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు.ఈ సందర్భంగా వృక్షాల వివరాలను ఏరియా అధికారుల ద్వారా తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కేంద్రానికి చేరుకని అటవీ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సీహెచ్‌పీలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ఎస్ తిరుపతి, ఎస్‌ఓటు జీఎం రాజమ్ము, ఉమాకాంత్, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతుకు విపత్తి



ఎదుగుదల లేని పత్తి పంట

- అధిక వర్షాలకు పంటకు తెగుళ్ల బెడద
- కొన్ని చోట్ల ఏపుగా పెరిగినా కాత, పూత లేదు
- మరి కొన్ని చోట్ల నిలిచిన ఎదుగుదల
- ఎకరాకు రూ. 20 వేల పైనే ఖర్చు
- దిగుబడిపై అన్నదాతల దిగులు

ఈ ఏడాది పత్తి పంట దిగుబడి వస్తుందని రైతు లు సంబరపడ్డారు. గత నెల కురిసిన భారీ వర్షాలకు పత్తికి తెగుళ్ల సోకడంతో పంట ఎదుగుదల నిలిచిపోయింది. పత్తి మొక్కను తెగుళ్లు, పురుగులు, తెల్ల, పచ్చ దోమ వెంటాడుతుండడంతో పూత, కాయలు రావడం లేదు. వాటిని నివారించేందుకు మందులు పిచికారి చేసినా ఫలితం ఉండడం లేదు. దీంతో అన్నదాతలు కలవరపాటుకు గురవుతున్నారు.

చింతలమానేపల్లి, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): ఆరు గాలం కష్టపడి పంటలు పండిస్తున్న రైతులకు ఎప్పటికీ కష్టమే. వర్షాకాలం ప్రారంభంలో ఎంతో ఆశలతో పత్తి పంటకు రైతులు సాగుకు శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలో మొదట్లో పత్తి పంటకు అనుకూలంగా వర్షాలు కురియడంతో ఆనందం వ్యక్తం చేశారు. ఇటీవల వర్షాలు భారీగా కురుస్తుండడంతో పత్తి పంట కొన్ని చోట్ల చూడడానికి చక్కగా, ఏపుగా కన్పిస్తున్నా పూత కాయ, లేక పోవడం, మరి కొన్ని చోట్ల పత్తి పంట ఎదగకపోవడంతో రైతన్నల్లో కలవరం మొదలైంది. దీనికి తోడు అధిక వర్షాల కారణంగా తేమ శాతం అధికంగా మొక్కకు చేరడంతో తెగుళ్ల బెడద మొదలైంది. పత్తి మొక్కను తెగుళ్లు, పురుగులు, తెల్ల, పచ్చ దోమ వెంటాడుతుండడంతో పూత, కాయలు రావడం లేదు. దీంతో రైతులు పంటలు కాపాడుకునేందుకు తంటాలు పడుతున్నారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఈ ఏడాది 3.5 లక్షల ఎకరాల్లో పత్తి పంట ను సాగు చేశారు. నాలుగేళ్లుగా పత్తి సాగు చేసిన రైతులకు కొంత మేర మద్దతు ధర లభించింది. దీంతో ఈ ఏడాది కూడా రైతులు పెద్ద ఎత్తున ఆశలు పెట్టుకున్నారు. ఎకరాకు సుమారు రూ. 20వేల పైనే ఖర్చు చేస్తున్నట్లు చెబుతున్నారు.



తెగుళ్లు సోకడంతో దెబ్బతిన్న పత్తి

పంట ప్రారంభంలో..

పత్తి పంట వేసిన ప్రారంభంలో వర్షాలు పత్తి పంటకు అనుకూలంగా కరిసినప్పటికీ ఇటీవల నిత్యం వర్షాలు కురవడంతో అధిక తేమ మొక్కల్లో చేరుకొని తెగుళ్ల బెడద మొదలైంది. పత్తి పంటకు మచ్చలు వచ్చి పురుగులు కాయలను నాశనం చేస్తున్నట్లు రైతులు పేర్కొంటు న్నారు. ప్రధానంగా జింక్ లోపం ఉన్నట్లు రైతులు చెబుతున్నారు. దీంతో తెగుళ్లను నివారించేందుకు రైతులు అష్ట కష్టాలు పడుతున్నారు. మరి కొన్ని చేన్లల్లో సాగు చేసిన పత్తి పంట పచ్చగా, ఏపుగా కన్పించినప్పటికీ పూత, కాయ లేక పోవడంతో అన్నదాతల్లో కలవరం మొదలైంది. అధిక వర్షాలతో పాటు, ఇటీవల మహారాష్ట్రలోని ఓ ప్రాజెక్టు గేట్లు ఎత్తివేతతో ప్రాణహిత నదీ పరివాహక ప్రాంతాల మండలాలైన చింతలమానేపల్లి, కౌటాల, బెజ్జూరు, పెంచికలపేట, దహెగాం మండలాల సరిహద్దు భూముల్లో సాగు చేసిన పంటలు వందల ఎకరాల్లో నీట మునిగి పోవడంతో పెట్టుబడులు సైతం రాని పరిస్థితి నెలకొందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఏటా గ్లైఫోసెట్ బీటీ -3 విత్తనాలు..

ఏటా గ్లైఫోసెట్ బీటీ -3 విత్తనాలను అధికంగా సాగు చేసేందుకు రైతులు మొగ్గు చూపుతున్నారు. దీంతో దళారులు పత్తి విత్తనాలు విత్తేటప్పుడు రైతులకు మాయమాటలు చెప్పి నకిలీ విత్తనాలు అంటగడుతున్నారు. తెలంగాణ సరిహద్దు మండలాలైన పెంచికల పేట, చింతలమానేపల్లి, కౌటాల, బెజ్జూరు, దహెగాం వంటి మండలాల్లో ఏటా పోలీసులు నకిలీ విత్తనాలను పట్టుకుని కేసులు నమోదు చేసినప్పటికీ ఈ దందా ఆగడం లేదు. దీంతో కొన్ని చోట్ల పత్తి మొక్కల్లో పూత, కాత రావడం లేదని నిపుణులు చెబుతున్నారు.

దిగుబడి తగ్గే ప్రమాదం..
నందరాం, కోయపల్లి, రైతు



ఈ ఏడాది పత్తి దిగుబడి తగ్గే ప్రమాదం ఉంది. ఇటీవల కురిసిన వర్షాలతో పత్తి పంట దెబ్బతిన్నది. అధిక వర్షాల కారణంగా పత్తి పంటకు తెగుళ్లు, చీడ పీడల బెడద మొదలైంది. కొన్ని చోట్ల పూర్తిగా పంట పోయింది. అలాంటి వారికి పెట్టుబడి కూడా వచ్చే అవకాశం లేకుండా పోయింది. రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి.

మొక్క దెబ్బతిని..

అధిక వర్షాలకు మొక్క దెబ్బతినడంతో దిగుబడిపై రైతులు ఆశలు వదులు కోవల్సిన పరిస్థితి నెలకొంది. వర్షాధారం కింద సాగు చేసే పత్తి పంట ఎకరానికి 10 నుంచి 12 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని రైతులు చెబుతున్నారు. కానీ వర్షాలకు చాలా వరకు పంట దెబ్బతినడంతో సగం కూడా రాని పరిస్థితి ఉందని ఆందోళన చెందుతున్నారు. పంటలకు ఎలాంటి తెగుళ్లు ఉన్నా తమ సూచనల మేరకు మందులు పిచికారి చేయాలని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు. ముఖ్యంగా ఈ ఏడాది వర్షాలు ఎక్కువగా కుర వడంతో మొక్కతో పాటు వేర్లల్లో నీటి శాతం అధిక మైంది. దీంతో మచ్చలు ఏర్పడే ఆస్కారం ఉంది. పురుగులు ఆకులను తొలచడం, ఎర్రబడడం, వివిధ తెగుళ్ల బారిన పడితే తమ సూచనల మేరకు మందులు పిచికారి చేయాలని అధికారులు చెబుతున్నారు.

పంట నష్టం సర్వే పకడ్బందీగా నిర్వహించాలి



మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ఆసిఫాబాద్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో పంటనష్టం సర్వే, యూరియా పంపిణీ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో వ్యవసాయశాఖ, సహకారశాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు. భారీ వర్షాల కారణంగా జిల్లాలో ఏర్పడిన పంట నష్టం, యూరియా పంపిణీ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాల న్నారు. జిల్లాలో భారీ వర్షాలకు దాదాపు 15వేల ఎకరాలకు పంట దెబ్బతిన్నందున పంటనష్టం సర్వే నిర్వహించి వెంటనే నివేదికలు అందించాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి పొరపాట్లు లేకుండా పంటనష్టపోయిన రైతుల వివరాలు మాత్రమే నమోదు చేయాలని సూచించారు. త్వరలో జిల్లాకు వచ్చే యూరియాను పంపిణీ పకడ్బందీగా చేపట్టాలని చిన్న రైతులకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. జిల్లాలో ఏ ఒక్క రైతుకు కూడా ఇబ్బందులు కలుగ కుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాస్‌రావు, జిల్లా సహకార అధికారి బిక్కు, ఏడీఏలు మిలింద్, వెంకట్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలి



వంట గదిని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ దీపక్ తివారి

కాగజ్‌నగర్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలని అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. కాగజ్‌నగర్ మండలం అనుకోడలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను గురువారం సందర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తరగతి గదుల్లో బోధనా పద్ధతులను పరిశీలించారు. విద్యార్థులకు అర్థమయ్యే రితిలో ఉపాధ్యాయులు బోధించాలన్నారు. తరగతిలో వెనుకబడి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అధికారుల తీరుపై రైతుల ఆగ్రహం



వివరాలు తెలుసుకుంటున్న ఎస్సై చంద్రశేఖర్

రెబ్బెన, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): రైతులకు అందించాల్సిన యూరియాను అక్రమంగా అధికార పార్టీ నాయకులకు ఇస్తున్నారని సొసైటీ అధికారులపై రైతులు గురువారం ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు అందించాల్సిన యూరియాను పీఏసీఎస్ సిబ్బంది అధికార పార్టీ నాయకులకు గుట్టుచప్పుడు కాకుండా పంపిణీ చేశారు. ఈ విషయం తెలుసుకున్న రైతులు పీఏసీఎస్ అధికారులకు తీరుపై నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సీఈవో శేషారావును నిలదీశారు. రైతులకు ఒక విధంగా, నాయకులకు మరో విధంగా పంపిణీ చేస్తున్నారని మండి పడ్డారు. రైతులకు పంపిణీ చేయాల్సిన 43 బస్తాలను పంపిణీ చేయకుండా అక్రంగా తరలించటంపై అగ్రహం వ్యక్తం చేశారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో ఎస్సై చంద్రశేఖర్ అక్కడకి చేరుకొని పరిస్థితిని అడిగి తెలుసుకున్నారుఉ. అనంతరం బస్తాలను తీసుకెళ్లిన నాయకులపై పలువురు రైతులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ చైర్మన్ సంజీవ్ మాట్లాడుతూ మండలానికి సరిపడా యూరియాను సరఫరా చేసి సక్రమంగా పంపిణీ చేయాలన్నారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పీఏసీఎస్ సిబ్బందిని బెదిరించి 43 బస్తాలు తీసుకెళ్లడం సిగ్గుచేటన్నారు. ఈ ఘటనపై విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

అమరుల త్యాగాలు చిరస్మరణీయం



అమరవీరుల చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అధికారులు

ఆసిఫాబాద్‌రూరల్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): అడవుల రక్షణ కోసం ప్రాణ త్యాగాలు చేసిన అమరవీరుల త్యాగాలు చిరస్మరణీ యమని, వారి ఆశయాలకు అనుగుణంగా సిబ్బంది పని చేయాలని జి ల్లా అటవీ అధికారి నీరజ్‌కు మార్ టిబ్రెవాల్ అన్నారు. అటవీ అమర వీరుల సంస్మరణ దినోత్సవంలో భాగంగా గురువారం జిల్లా కార్యాలయంలో అమరవీ రుల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ స్మగ్లర్ వీరప్పన్ చేతిలో ప్రాణాలు కోల్పోయిన ఐఎఫ్ఎస్ శ్రీనివాస్ స్మరకార్థం ఏటా అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. ఇప్పటి వరకు మూడు దశాబ్దాల కాలంలో 30 మంది అటవీ అధికారులు విధి నిర్వహణలో ప్రాణాలు కొల్పోయరని తెలిపారు. కార్యక్రమంలో ఎఫ్ఆర్వో గోవింద్ చంద్ సర్దార్, తెలంగాణ జూనియర్ ఫారెస్టు అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు యోగేష్, అటవి అధికారులు ఝాన్సీరాణి, వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం



చాకలి ఐలమ్మ చిత్రపటం వద్ద నినాదాలు చేస్తున్న ఐద్వా సభ్యులు

కాగజ్‌నగర్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకమని ఈ సందర్భంగా ఐద్వా సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దుర్గం అనిత, వినోద అన్నారు. కాగజ్‌నగర్ నవ్‌గాంబస్తీలో గురువారం చాకలి ఐలమ్మ వర్థంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దుర్గం అనిత, వినోద మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం తెలంగాణ రైతాంగ పోరాటం చేసిన యోధురాలు చాకలి ఐలమ్మ అని తెలిపారు. ఆమె ఆశయాలను అంతా కొనసాగిద్దామని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సభ్యులు జయలక్ష్మి, సంధ్య, రజిత, శిరీష, సౌజన్య, అపర్ణ, చంద్రకళ, అక్షిత, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

బెంగాలీ టీచర్లను నియమించాలి



వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే హరీష్‌బాబు

కాగజ్‌నగర్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): సిర్పూరు నియోజకవర్గంలో బెంగాలీ టీచర్లను నియమించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సభ్యసాచి ఘోష్‌ను కలిసి సిర్పూరు ఎమ్మెల్యే హరీష్‌బాబు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సిర్పూరు నియోజకవర్గంలో బెంగాలీ క్యాంపుల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో బెంగాలీ టీచర్ల నియామకం ఇంత వరకు చేపట్టడం లేదన్నారు. దీంతో బెంగాలీలు అవస్థలు పడుతున్నారని చెప్పారు. చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనంలో మెనూ పాటించాలి



రికార్డులను పరిశీలిస్తున్న ఎంఈవో

వాంకిడి, సెప్టెంబరు 11 (ఆంధ్ర జ్యోతి): మధ్యాహ్న భోజనంలో మెనూ తప్పనిసరిగా పాటించాలని ఎంఈవో శివచరణ్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని మండోకర్ వాడలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను గురువారం ఎంఈవో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరుశాతం, రికార్డులు పరిశీలించారు. మధ్యాహ్న భోజనం వివరాలను పరిశీలించారు. విద్యార్థులను చదివించి సామర్థ్యాలను పరిశీలించారు. మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఎంఈవో వెంట సీఆర్‌పీ దుర్గం సందీప్ ఉన్నారు.

విభిన్న రంగుల్లో వాహనాల నంబరు ప్లేట్లు ఎందుకంటే..

వాంకిడి, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): రోడ్లపై నిత్యం విభిన్న రకాల వాహనాలను గమనిస్తుంటాం. అందులో కొన్ని వెహికిల్స్ నంబరుప్లేట్లు సాధారణంగా కాకుండా భిన్నంగా ఉంటాయి. వాటిపై నంబర్లు, రంగులో తేడా ఉండడం గమనిస్తుంటాం. కొన్ని నంబరుప్లేట్లు తెలుపు రంగులో ఉంటే, మరికొన్ని ఆకుపచ్చ రంగులో, ఇంకొన్ని పసుపు రంగులో ఇలా వేర్వేరవుగా ఉంటాయి. ఒక్కో రంగు ప్లేట్ వాహనానికి ఒక్కో ప్రత్యేకత ఉంటుంది. ఏ రకం వాహనమో గుర్తుపట్టేలా ఆయా రంగులతో కూడిన నంబరు ప్లేట్లను ఏర్పాటు చేసుకునేలా రవాణాశాఖ నిర్ధేశించింది.

● పైకి సూచించే బాణం గుర్తు

ఈ తరహా వాటిని సైనిక అవసరాలకు ఉపయోగిస్తారు. ఇవి రక్షణ శాఖ పేరిట రిజిస్ట్రేషన్ అయి ఉంటాయి. ఈ ప్లేట్లు మొదట్లో లేదా రెండో అక్షరం తర్వాత బాణం గుర్తు ఉంటుంది. బాణం గుర్తు అనంతరం వచ్చే అంకెలు వాహనం కొనుగోలు చేసిన సంవ త్సరాన్ని సూచిస్తుంది. తర్వాత బేస్ కోడ్, దాని తర్వాత సీరియల్ నంబరు ఉంటుంది. చివరి మెహికల్ క్లాస్‌ను తెలియచేస్తుంది.

● తెలుపు రంగు

ఇది వ్యక్తిగత వాహనాలకు ఇస్తారు. వాణిజ్య ప్రయోజనాలకు వినియో గించకూడదు.

● పసుపు రంగు

టాక్సీలు, ఆటోలు, వంటి ప్రయాణికులను తరలించే వాహనాలకు వినియోగిస్తారు.

● ఆకుపచ్చ రంగు

ఎలక్ట్రిక్ వాహనాలకు ఈ రంగు ఉన్న నంబరు ప్లేట్లను బిగిస్తారు.

● ఎరుపు రంగు

కేవలం రాష్ట్రపతి, గవర్నర్ వాహనాలకు మాత్రమే ఈ రంగులో ఉన్న నంబరు ప్లేట్లు కనిపిస్తాయి. మధ్యలో జాతీయ చిహ్నం ఉంటుంది.

● నలుపు రంగు

విలాసవంతమైన హోటల్‌కు చెందిన వాటికి ఉపయోగిస్తారు.

● నీలం రంగు

విదేశీ దౌత్యవేత్తల వాహనాలకు ఈ రంగు నంబరు ప్లేట్లను ఏర్పాటు చేస్తారు.

● భారత్ సిరీస్

దేశంలో రాష్ట్రానికో రిజిస్ట్రేషన్ కోడ్ ఉంది. నంబరు ప్లేట్‌పై బీహెచ్ అని ఉండే సిరీస్ వాహనాలు కనిపిస్తుంటాయి. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు నాలుగు అంతకంటే ఎక్కువ రాష్ట్రాల్లో తమ కార్యాలయాలు ఉన్న కార్పొరేట్ ఉద్యోగులు దరఖాస్తు చేసుకోవచ్చు.

● నంబరు ప్లేట్ లేకుండా ప్రయాణం చేస్తే సెక్షన్ 171 కింద చర్యలు తీసుకుంటారు. తొలిసారైతే రూ. 200 వరకు రెండోసారి రూ. 500 వరకు జరిమానా విధిస్తారు. మూడోసారి రిజిస్ట్రేషన్ కాలే దని కేసు నమోదు చేసి వాహనాన్ని సీజ్ చేసుకుంటారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు

ఆసిఫాబాద్, సెప్టెంబరు 11 (ఆంధ్ర జ్యోతి): జిల్లాలోని ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు వైద్యుల నియామక ప్రక్రియ చేపట్టామని కలెక్టర్ వెంకటేష్ దోత్రే గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలోని జిల్లాలో గల ఏరియా అసుపత్రి, సామాజిక ఆసుపత్రిలలో పని చేసేందుకు 23 సివిల్ అసిస్టెంట్ సర్జన్(స్పెషలిస్టు), ఎంబీబీఎస్ పోస్టుల భర్తీ కోసం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించామని పేర్కొన్నారు.. ఈ ఇంటర్వ్యూలకు 15 మంది హాజరయ్యారని తెఇపారు. వీరిలో ఇద్దరు స్పెషలిస్టు డాక్టర్లు 11 మంది ఎంబీబీఎస్ డాక్టర్లు ఎంపికయ్యారని కలెక్టర్ వెంకటేష్ దోత్రే తెలిపారు.

వార 'చింత'లు

- కనీస సౌకర్యాలు లేక వ్యాపారుల అవస్థలు
- ఆదాయం ఉన్నా పట్టించుకోని అధికారులు



బెజ్జూరులో నిర్వహిస్తున్న వారసంత

బెజ్జూరు, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): వారసంతలు...మారుమూల గ్రామాలకు సూపర్ మార్కెట్లు...కూరగాయలు, పప్పులు, వస్త్రాలు, ఇతర అనేక రకాల సామాగ్రి తక్కువ ధరలకే ఒకేచోట లభిస్తుండటంతో నేటికీ ఆదరణ తగ్గలేదు. కనీస సౌకర్యాలు లేక వినియోగదారులు, అన్నదాతలు, చిరువ్యాపారులు అవస్థలు ఎదుర్కొంటున్నారు. గ్రామాల్లో నిర్వహించే వారసంతల్లో వ్యాపారులు కూర్చోవడానికి గద్దెలు లేక ఇబ్బందులు పడుతున్నారు. మారుమూల గ్రామాల్లో అన్ని సామాగ్రి కేవలం సంతల్లో మాత్రమే లభ్యమవుతుంటాయి. ఈ క్రమంలో సంతలో కొనుగోలు చేసేందుకు మండలంలోని వివిధ గ్రామాల నుంచే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి కూరగాయలు, బట్టలు, ఇతర వస్తువులు కొనుగోలు చేయడానికి వస్తుంటారు.

సలుగుపల్లి, బెజ్జూరు గ్రామాల్లో..

బెజ్జూరు మండలంలో సలుగుపల్లి, బెజ్జూరు గ్రామాల్లో వారవారం సంతలు కొనసాగుతున్నాయి. ఆదివారం బెజ్జూరు, గురువారం సలు గుపల్లి గ్రామాల్లో నిర్వహించే సంతలకు మంచి పేరుంది. సంతల్లో కనీస సదుపాయాలు లేకపోవడంతో వ్యాపారులు అవస్థలు పడు తున్నారు. అయినా అధికారు లు సౌకర్యాలు ఏర్పాటు చేయడంలో నిర ్లక్ష్యం వహిస్తున్నారని వాపోతున్నారు. సంతల పేరిట గ్రామపంచా యతీకి లక్షలు ఆదాయం సమకూరుతున్నా వసతులు మాత్రం కల్పించడం లేదని అంటున్నారు. ఒక్కో సంతకు సు మారుగా రూ.3లక్షలకు పైగా ఆధాయం వస్తోంది. ముఖ్యంగా వర్షాకాలంలో వర్షం కురిసిన ప్పుడల్లా వ్యాపారులు కింద కూర్చోవడంతో సామగ్రి పూర్తిగా బురదమయంగా మారు తుందని ఆవేదన చెందుతున్నారు. ఎన్నో ఏళ్లగా సంతల్లో సమస్యలు రాజ్యమేలుతున్నా ఏ ఒక్కరు కూడా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. అంతే కాకుండా మహిళలకు మూత్రశాలలు, మరుగుదొడ్లు లేని కారణంగా ఎటు వెళ్లాలో తెలియక అవస్థలు ఎదుర్కొంటున్నారు. అధికారులు స్పందించి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.